మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 273 విశాఖపట్నం, 20 ఆగస్టు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం ఇది



**తిరుపతి:** తిరుపతిలో సీజేఐ ఎన్వీ రమణ పర్యటించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఆత్మకథ 'సత్యశోధన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ జీవన సందేశాన్ని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరంగా ఉందని ఎన్వీ రమణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సత్యశోధన ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకమని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ సేవలను కొనియాడారు. అహింస అనే ఆయుధంతో గాంధీజీ పోరాటం చేసారని.. నిజాయతీగా జీవితాన్ని ఎలా గడపాలో నేర్పించిన వ్యక్తం గాంధీజీ అని అన్నారు. రాస్ నిర్వాహకులు, పద్మశ్రీ గ్రహీత స్వర్గీయ గుత్తా మునిరత్నం విగ్రహాన్ని సీజేఐ ఆవిష్కరించారు. అంతకుముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ

తిరుమల శ్రీవారిని సీజేఐ ఎన్వీ రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో సీజేఐకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వామివారి పట్టు వస్త్రాలతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.

## రూ.20కోట్ల నగల దోపిడీలో ఊహించని ట్విస్ట్

### ఇన్‌స్పెక్టర్ ఇంట్లో 3.7కిలోల బంగారం



చెన్నై: తమిళనాడు రాజధాని చెన్నైలో గతవారం ఓ ఆభరణాల రుణ సంస్థలో భారీ దోపిడీ జరిగింది. పట్టపగలు అందరూ చూస్తుండగానే సంస్థ ఆఫీసులోకి చొరబడిన దుండగులు సిబ్బందిని బెదిరించి రూ.20కోట్ల విలువైన నగలను ఎత్తుకెళ్లారు. అయితే ఈ కేసు ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. దోపిడీ చేసిన నగల్లో కొన్ని స్థానిక ఇన్‌స్పెక్టర్ ఇంట్లో లభించడం కలకలం రేపుతోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తోన్న పోలీసులు ఇన్‌స్పెక్టర్ ఇంటి నుంచి 3.7 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ(ఎన్‌బీఎఫ్‌సీ) ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెన్నైలోని అరుంబాక్కంలో ఓ బ్రాంచ్ ఉంది. ఆగస్టు 13న మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఈ బ్రాంచీలోకి కొందరు దుండగులు చొరబడ్డారు. సిబ్బంది, కస్టమర్లను కత్తులతో బెదిరించి తాళ్లతో కట్టేశారు. ఆపై రూ.20కోట్ల విలువైన నగలు, నగదును దోచుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఫెడ్‌బ్యాంకులో పనిచేసే వ్యక్తులే దోపిడీకి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రధాన నిందితుడిగా మురుగన్ అనే వ్యక్తి ఉన్నట్లు అనుమానించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టారు.

ఘటన జరిగిన మరుసటి రోజే సంతోష్, బాలాజీ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.8.5కోట్ల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత రోజు మురుగన్, మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. అయితే విచారణలో నిందితుడు సంతోష్ కీలక సమాచారమిచ్చాడు. తాను దోచుకున్న నగల్లో కొన్నింటిని అచరపాక్కమ్ ఇన్‌స్పెక్టర్ అమల్‌రాజ్ ఇంట్లో దాచిపెట్టినట్లు తెలిపాడు. అంతేగాక, నిందితుడు సంతోష్.. అమల్‌రాజ్ భార్యకు బంధువు కావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. గురువారం ఇన్‌స్పెక్టర్ ఇంట్లో సోదాలు జరపగా 3.7కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో అమల్‌రాజ్, ఆయన భార్యను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, ఈ దోపిడీతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇన్‌స్పెక్టర్ చెబుతున్నారు. ఘటన జరిగిన రాత్రి సంతోష్ తమ ఇంటికి వచ్చాడని, అతడి వద్ద బంగారం ఉన్నట్లు తమకు తెలియదన్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 37 వేల అడుగుల ఎత్తులో విమానం- నిద్రపోయిన ఇద్దరు పైలట్లు



విమాన ప్రయాణాల్లో ప్రమాదాలు కొత్త కాదు. వాటిని నడుపుతున్న పైలట్లు అప్రమత్తంగా ఉండకపోయినా, గాల్లో పక్షులు ఢీకొట్టినా, ఎదురెదురుగా విమానాలు వచ్చినా .. ఇలా రకరకాల కారణాలతో ప్రమాదాలు జరుగుతుంటాయి. కానీ ఏకంగా పైలట్లు నిద్రపోతే .. ఏం జరుగుతుంది. ఇలాంటి ఘటనలు ఊహించడమే కష్టం. అలాంటిదే ఓ ఘటన జరిగింది. కానీ విమానం ప్రమాదానికి మాత్రం గురికాలేదు. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

సూడాన్‌లోని ఖర్టూమ్ నుంచి ఇథియోపియా రాజధాని అడీస్ అబాబా బయలుదేరిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 'ఫ్లైట్ ఇటి343' నడుపుతూ ఇద్దరు పైలెట్లు అలసిపోయి నిద్రపోయారు. ల్యాండింగ్ కు ఎయిర్ పోర్ట్ దగ్గరపడింది. అయినా పైలట్లు నిద్రలేవలేదు. ఫ్లైట్ ను ఆటోపైలట్ మోడ్ లో పెట్టేసి వీరిద్దరూ నిద్రపోయారు. దీంతో ఎయిర్‌పోర్ట్ సమీపిస్తున్న సమయంలో ఏటీసీ అప్రమత్తం చేసింది. అయినా పైలెట్లు నిద్రలేవలేదు.

చివరికి ఎయిర్‌పోర్ట్‌కు సమీపిస్తున్నా 37 వేల అడుగుల ఎత్తులోనే విమానం ప్రయాణిస్తుండడంతో అనుమానం వచ్చిన ఏటీసీ పైలెట్లను కాంటాక్ట్ చేసే ప్రయత్నం చేసింది. కానీ ఫలితం దక్కలేదు. పైలెట్లు విమానాన్ని 'ఆటోపైలెట్ సిస్టమ్'లో ఉంచడంతో విమానం

(మిగతా 2లో)

## పరవాడలో భారీ అగ్నిప్రమాదం

### 15 లక్షల రూపాయలు ఆస్తి నష్టం



పరవాడ, ( విశాఖ సమాచారమ్ ): మండల కేంద్రమైన పరవాడలో షార్ట్ సర్క్యూట్ వలన గంది లోకేష్, తేలు చలపతిరావు, బవిరిశెట్టి రాణి, పైల సరోజిని, పైల శ్రీను యొక్క 5 వాణిజ్య దుకాణాల్లో శుక్రవారం తెల్లవారుజామున 2 గంటలకు భారీ అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం ఏర్పడింది. రెండు అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపు చేశారు. తేలు చలపతిరావు దుకాణంలో 10 లక్షల విలువ చేసే పూజ సామాగ్రి. అయ్యప్ప, భవాని దీక్ష మాలలు దుస్తులు దసరా సీజన్ కావడంతో ముందుగా భారీ మొత్తంలో ఖరీదు చేసినట్లు చలపతిరావు తెలిపారు. అలాగే లోకేష్ దుకాణంలో 2 లక్షల రూపాయలు విలువ చేసే గుడ్డ సంచులు పూర్తిగా కాలిపోయి నష్టం ఏర్పడినట్లు లోకేష్ తెలిపారు. రాణి, సరోజిని, శ్రీను దుకాణంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. వీరందరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఖైదీ హత్య కేసులో 15 మందికి మరణశిక్ష



ఒక ఖైదీని హత్య చేసిన నేరానికి 15 మందికి ఉరి శిక్ష పడింది. మరో ఏడుగురు దోషులకు పదేళ్ల జైలు శిక్ష విధించింది కోర్టు. దుమారం రేపిన ఈ కేసులో జార్ఖండ్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది.

జార్ఖండ్ లోని ఘాఫీడీహ్ సెంట్రల్ జైలులో 2019లో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించగా.. మనోజ్ కుమార్ సింగ్ అనే ఖైదీ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారించారు.

ఈ కేసులో కోర్టు గురువారం సంచలన తీర్పునిచ్చింది. హత్య నేరపూరిత కుట్ర కింద ఏకంగా 15 మందికి న్యాయమూర్తి ఉరిశిక్ష విధించడం సంచలనమైంది. మరో ఏడుగురికి ఏకంగా 10 ఏళ్ల జైలు శిక్షను విధించారు.

మరణశిక్ష పడిన వారిలో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరు ఖైదీలను పట్టుకొని తమ ఎదుట హాజరుపరుచాలని కోర్టు డీజీపీని ఆదేశించింది. ఆ దోషులను

(మిగతా 2లో)

## రాష్ట్ర డిప్యూటీ సీఎం అధ్యక్షతన ప్రజాప్రతినిధులు సమీక్ష



**పార్వతీపురం, మన్యం (విశాఖ సమాచారమ్):** జిల్లా స్థాయి, నియోజకవర్గాల స్థాయిలో గల పలు కీలక అభివృద్ధి అంశాలపై, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా సాగిన సమీక్షా సమావేశం వేశం - అంశాలవారీగా సమావేశంలో చర్చించిన ప్రజా ప్రతినిధులు, అధికారులఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి అదేసాను సారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఈరోజు ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ప్రధానంగా జిల్లా అభివృద్ధి ప్రగతిపై మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, కాలువలు, సచివాలయాలు, అభివృద్ధి భవనాలు, ఆరోగ్య మరియు విద్యా వ్యవస్థల అభివృద్ధి పై నాడు - నేడు కార్యక్రమం పురోగతి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

(మిగతా 2లో)

## పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో వీరుల త్యాగాలు చరిత్ర పుటలకు ఎక్కలేదని వారిని గుర్తించి స్మరించుకుని నివాళులర్పించడం ధ్యేయంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరిట కేంద్రప్రభుత్వం అత్యుత్తమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు పి.వి.ఎన్.మాధవ్ పేర్కొన్నారు. భారత ప్రజా సంబంధాల సంఘం (పి.ఆర్.ఎస్.ఐ) విశాఖ శాఖ, రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్, రాస్ బిహరీ బోస్, లాలా హరిదయాళ్, ఉద్దామ్ సింగ్, వీర సవర్కార్, వి.వి.ఎస్.నయ్యార్ వంటి వీరయోధుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రాంతంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సహ 126 మంది బ్రిటీషు వారి తూటాలకు బలయ్యారని తెలిపారు. ఎందరో యువకులు తమ యవ్వనాన్ని ధారపోసి దేశం కోసం ఉరికంబం ఎక్కారని మరుగున పడిన వీరుల త్యాగాలకు విలువనివ్వాలన్నారు. అల్లూరి సీతారామ రాజు సంచరించిన ప్రాంతాలు, అమరత్వం పొందిన ప్రదేశాలు, ఆయన అనుచరులకు విగ్రహాలతో సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తున్నామని , రోటరీ క్లబ్ వంటి సంస్థలు అందుకు సహకరించాలని కోరారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు యు.ఎస్.శర్మ మాట్లాడుతూ ప్రజలలో జాతీయతా భావాన్ని పెంచడానికి, అమరుల త్యాగాల విలువను గుర్తు చేయడానికి నిర్దేశించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ప్రతిఒక్కరిని ఉత్తేజ పరుస్తోందన్నారు. పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ చైర్మన్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి మాట్లాడుతూ మనకు తెలిసిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ , అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర్య విప్లవ వీరులే కాకుండా ఎందరో అజ్ఞాత వీరులు దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టారని వారి వివరాలు వెలుగులోకి తీసుకురావాలన్నారు.

రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కార్యదర్శి సుధీర్ చౌదరి రోటరీ క్లబ్ నిర్వహించిన

(మిగతా 2లో)

## కాకినాడ ప్యారీ షుగర్స్‌లో షార్ట్ సర్క్యూట్

### ఇద్దరు మృతి-10 మందికి గాయాలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడలో ఇవాళ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నగరంలోని వాకలపూడిలో ఉన్న ప్యారీ షుగర్స్ చక్కెర కర్మాగారంలో షార్ట్ సర్క్యూట్ అయి కన్వేయర్ బెల్ట్ తెగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోగా పలువురు గాయపడ్డారు. ఘటనా సమయంలో ఫ్యాక్టరీలో భారీ సంఖ్యలోనే కార్మికులు ఉన్నారు. అయితే కన్వేయర్ వద్ద ఉన్న వారు మాత్రమే ప్రమాదానికి గురయ్యారు.

ప్యారీ షుగర్స్ లో ప్రమాదం జరగడం దురదృష్టకరమని మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ప్రమాదానికి పది మంది కార్మికులు గురయ్యారని ఆయన తెలిపారు. వీరిలో ఇద్దరు మృతి చెందారని, మరోకరు తీవ్రంగా గాయపడ్డారని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు పరిశ్రమ ద్వార నష్టపరిహారం అందించాలని చెప్పామన్నారు. ప్రమాద ఘటనను సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్ళి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. పరిశ్రమ భద్రత విషయంలో తనిఖీ చేయాలని విద్యుత్, పొల్యూషన్, పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించినట్లు కన్నబాబు పేర్కొన్నారు.

ప్యారీ షుగర్స్ పరిశ్రమపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు తెలిపారు.లోడింగ్ గోడౌన్ లో త్రీ ఫేస్ ఎంసీబీ షార్ట్ సర్క్యూట్ పేలుడు వల్ల ప్రమాదం సంభవించిందని ఆయన వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేయాల్సిందిగా అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. మరోవైపు

(మిగతా 2లో)

# ఆందోళనలు సిద్ధం అవుతున్న లేండ్ పూలింగ్ భూ బాధితులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం, వేటజంగాలపాలెం గ్రామం దళితవాడలో లేండ్ పూలింగ్ బాధితుల జాయింట్ ఏక్షన్ కమిటి సమవేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వ్యక్తగా హాజరైన సిపిఐ ఎంఎల్ జిల్లా కన్వీనర్ పిఎస్. అజయ్ కుమార్, జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గలవారికీ గతంలో ప్రభుత్వం ఇచ్చిన డి-పట్టా భూములను, పేదల సాగులో వున్న ప్రభుత్వ భూములను జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇళ్ళస్తలాల పంపిణికోసమని సేకరించిందని, ఒక్క అనకాపల్లి కూండ్రం, కుంచంగి ప్రాంతాలలో , ఒక అంచనా ప్రకారం 98 దళిత కుటుంబాల నుండి 141 ఎకరాలు, వెనుకబడిన వర్గాలకు చెందిన 75 కుటుంబాల నుండి 155 ఎకరాలు సేకరించిందని ఆయన గుర్తు చేసారు. భూ సేకరణ సమయంలో భూ యజమానులకు "అర చేతిలో వైకుంటం" చుపారని నేడు వారి గోడు వినేనాధుడే కనబడటం లేదని అన్నారు. లేండ్ పూలింగ్ (భు సేకరణ) బాధితులకు స్థలాలు అప్పగించకుండానే వారి భూములలో "లే అవుట్" లు వేసి వాటిని లబ్దిదారులకు అప్పగించడానికి జిల్లా యంత్రాంగం సరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నదని అయన అన్నారు. లేండ్ పూలింగ్ బాధితులు తాశీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ ల దృష్టికి తీసుకువచ్చినా వారికి స్తలాలు ఇచ్చే దిశగా ఎలాంటి చర్యలు కనబడటం లేదని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రకటన చేయాలి :

లేండ్ పూలింగ్ బాధితులకు స్తలాలు ఇవ్వడానికి తాము రూపొందించిన ప్రణాళిక ఏమిటో జిల్లా కలెక్టర్ బాధితులకు, ప్రజలకు వివరించాలని అజయ్ కుమార్ కోరారు. లేండ్ పూలింగ్ బాధితులకు స్థలాలు ఇవ్వకుండా ఇళ్ళ పట్టాల పంపిణికి దిగితే అది రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసే ప్రమాదం వుందని అజయ్ కుమార్ హెచ్చరించారు.

ఈనెల 26న 26చలో ఆర్డిఓ కార్యాలయం ఎగ్గాడా భాస్కర్, లేండ్ పూలింగ్ బాధితుల జాయింట్ ఏక్షన్ కమిటి కన్వీనర్ మాట్లాడుతూ, వచ్చే నెల సెప్టెంబర్ 2కు వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి రోజున ఇంటి పట్టాల పంపిణీ చేయడానికి చూపిస్తున్న ఆశక్తిలో ఒక్క శాతం కూడా లేండ్ పూలింగ్ (భు సేకరణ) బాధితులకు భూమి అప్పగించడానికి అధికారులు చూపటం లేదని అన్నారు. తాము కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్నావారు లేరని వాపోయారు. తమకు హమీ ఇచ్చిన విధంగా పునరావాస స్తలాలు ఇచ్చాకనే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేండ్ పూలింగ్ బాధితులందరు ఈనెల 26 శుక్రవారం, ఉదయం 11 గంటలకు జరుగు "చలో ఆర్‌డీఓ ఆఫీస్", అనకాపల్లి కార్యక్రమంలో పాల్గొని నిరసనను తెలియజేయాలని పిలుపు నిచ్చింది.


పంచాంగం

శనివారం 20-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : నవమి రా. 01.10
నక్షత్రం : రోహిణి తె. 04.39 వ.
వర్జ్యం : రా. 07.44 ల 02.31 వ.



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


# ఆర్‌టిసి ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఆర్టీసి ఉద్యోగులకు అమలు కాని పిఆర్సీ అమలు చేయాలనీ ఎ పి ఎస్ ఆర్ టి సి ఉద్యోగుల కన్వీనర్ వై శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదర్ రావు డిమాండ్ చేసారు. ఆర్ టి సి ఉద్యోగుల సమస్యలు పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సమస్యలు తో కూడిన వినతిపత్రం అందజేసేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి విలీనం ఉద్యోగులందరు కోరుకున్నారు. అందుకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగీకరించి ఏపిఎస్ ఆర్టీసి కార్మికులందరిని పిటిడి ఉద్యోగులుగా మార్చినందుకు అందరం ఎంతో ఆనందపడ్డాం అన్నారు.విలీనం తో ఎన్నో ప్రయోజనాలు వస్తాయని ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వఉద్యోగులకు వస్తున్న ఓల్డు పెన్షన్,ఇతర సౌకర్యాలు, ప్రయోజనాలు, జీతబత్యాలు వస్తాయని ఆశిస్తేఅవి మరి అంత దూరంగా వెళ్లిపోతున్నాయన్నారు. సరికదా దశాబ్దాలుగా ఆర్టీసి ఉద్యోగుల ప్రయోజాలకోసం ఉద్యోగుల డబ్బులు తో ఏర్పాటు చేసుకున్న ఎస్ ఆర్ బి ఎస్ /ఎస్ బి టి లాంటి సంక్షేమ పదకాలు కూడా ఏకపక్షంగా నిలుపుదల చేసారన్నారు. అంతే కాకుండా వైద్యకర్యాలు, అలవెన్సులు, ఇన్సెంటివ్ స్కీమ్స్ నిలుపుదల చేస్తున్నారు. ఆర్టీసి మేనేజ్ మెంటు ఉద్యోగులకు నష్టం కలిగించే నిర్ణయాలు ఆర్టీసిలో ఉన్న ఉద్యోగసంఘాలతో ఎటువంటి చర్చలు జరుపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తూ ఇవన్ని ప్రభుత్వం ఆదేశాలు అని, మేమేమీ చేయలేం అని ప్రభుత్వపై నెట్టివేయడంతో ఆర్టీసి మెనేజ్ మెంటుతీసుకున్న నిర్ణయాలతో ఉద్యోగులలో రోజురోజుకు అసంతృప్తులు పెరిగి ఆర్టీసి ఉద్యోగులను భలవంతంగా ఆర్టీసి మేనేజ్ మెంటు ఉధ్యమం వైపుకు నెట్టుతుందన్నారు.వీటన్నింటిపై ఇప్పటికి చాలా చార్లు పలువినతులు ద్వారా ఆర్టీసి మరియు ప్రభుత్వ అధికారులకు ఎన్ని మెమొరాండం ఇచ్చినా సరే ఎవరు కూడా 52 వేల మంది ఆర్టీసి ఉద్యోగుల కష్టాలను, ఇబ్బందులను, ఆవేదనలను వినిపించుకోనందున ఈనెల 20 న (సోమవారం) ఆర్టీసి మేనేజింగు డైరెక్టర్ గకి మరొక సారి వినతి పత్రము అందజేసి ఈనెల 21 నుండి 28 లోగా ఆర్టీసిలో పని చేస్తున్న అన్నికేటగిరుల ఉద్యోగులే 26 జిల్లాల కలెక్టర్ల ద్వారా ముఖ్యమంత్రి కే వినతి పత్రాలను అందజేయడమేకాకుండా ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి కి కూడా అన్నిజిల్లాల నుండి ముఖ్యమంత్రి కార్యాలయమునకు అందేలా కూడా పంపించాలని తేది:18., 19.లలో రెండురోజులు జరిపిన ఆర్టీసి జెఏసి రాష్ట్రనాయకుల గూగుల్ మీట్ సమావేశంలో నిర్ణయం చేసామని ఆర్టీసి జెఏసి కన్వీనర్లువై.శ్రీనివాసరావు,పలిశెట్టిదామోదరరావు,కో-కన్వీనర్లు సి.హెచ్.సుందరయ్య, వై.యస్.రావు జెఏసి నాయకులు యన్.యం.యు.ఏ/ ఎంప్లాయిస్యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పి.వి.రమణారెడి,వై.వి.రావు శుక్రవారం ఒక ప్రకటద్వారా తెలిపారు. ఈసంతకాల సేకరణ అనంతరం ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ల ద్వారా ఉద్యోగుల వినతి పత్రాలు పంపిన తర్వాత తదుపరి రాష్ట్రస్థాయిలో జెఏసి సమావేశం ఏర్పాటు చేసు భవిష్యత్ లో చేపట్టబోవు కార్యాచరణను ప్రకటించాలని నిర్ణయం జరిగిందని ఆర్టీసీ జెఏసి కన్వీనర్లు తెలిపారు. ఈసమావేశంలో జెఏసిలో ఉన్న 14 సంఘాలు బాద్యులలో పైనాయకులతోపాటు ఓస్వో నుండి ఏ.శివప్రసాధ్,యునిటైట్ వర్కర్సుయూనియన్ నుండి శ్రీనివాసరావు, యన్.సి/యన్.టి/ బి.సి వెల్ఫైర్ అసోషియేషన్నాయకులరాజు,భహుజనవర్కరు స్యూనియన్ నాయకులు శ్యామ్ సన్,అభ్యుదయ అసోషియేషన్ నాయకులు గిరి,సెక్యూరిటీ వెల్ఫైర్ అసోషియేషన్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం బెలగాం జిహెచ్ హాస్పిటల్ జంక్షన్ వద్ద నుండి,పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు ఇంటి వద్ద వరకు.ప్రదర్శన చేస్తు అనంతరం శాసనసభ్యులు అలజంగి జోగారావు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ గా పని చేస్తున్న వారికి 21,000 కనీస వేతనం ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులు వలే హెల్త్ అలవెన్స్ ఆరువేల రూపాయలు ఇవ్వాలని,కార్మిక కుటుంబంలో వారందరికీ నిలిపివేసిన సంక్షేమ పథకములు అన్నియు పునరుద్ధరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాడ్డి వినయ్కొమ్ముగణపతి,తాతబాబు,సత్యనారాయణ,కృష్ణ,నాగరాజు,క్రాంతి,అనిల్ శ్రీను,శంకర్ వాసు,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్‌ను మర్యాద పురకంగా కలిసిన టిడ్కో చైర్మన్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆర్.టి.సి బస్ స్టేషన్ పరిసరాలలో ఖాళీగా ఉన్నటువంటి ప్రాంతాన్ని వాణిజ్య అవసరాలకు అనుగుణంగా మార్చి ఈ పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కి సహకరించాలనే గతములో ఇచ్చినటువంటి వినతి పై స్పందించి నిన్న పార్వతీపురం పర్యటన చేసిన ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు ఐ పి ఎస్ ని పోలీస్ గెస్ట్ హౌసులో మర్యాదపూర్వకంగా వారిని కలిసారు.పార్వతీపురం లో ఆర్.టి.సి ఏర్పాటు కొరకు తమ తండ్రి జమ్మాన జోజి శాసన సభ్యులు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో స్థల సేకరణ నిమిత్తమై తమ కుటుంబం అందించిన సహకారాన్ని వాణిజ్యపరంగా అభివృద్ధి జరగాలని కూడా ఆనాడే ఆకాక్షించి తమ ప్రాంత ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధి కొరకు సహకారం చేయడం జరిగిందని ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ కి ఒక మారు గుర్తు చెయ్యడం జరిగింది.ప్రస్తుతం ఆర్.టి.సి ప్రాంగణములో నిరుపయోగంగా ఉన్నటువంటి ప్రాంతాన్ని వాణిజ్యపరంగా ఉపయోగించుకొనే విధముగా తోడ్పాటును అందించి ఈ నియోజక వర్గ మరియు ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు..దీనిపై వెనువెంటనే స్పందించి తగు ఆదేశాలను తప్పకుండా జారీ చేస్తానని చైర్మెన్ కి హామీ ఇచారు.ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి.ఈ.డి రవికుమార్ ఇతర జిల్లా జోనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గుర్రగరువు గ్రామంలో శిశువు మృతికి పాడేరు ఢీ టి పి ఓ విచారణ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు మండలం, ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వంట్లమామిడి సచివాలయం పరిధి గుర్రగరువు గ్రామంలో జరిగిన శిశు మరణాలను స్పందిస్తూ జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వారు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వారి ఆదేశానుసారం ఈరోజు ఉదయం గుర్రగరువు గ్రామంలో సందర్శించడం జరిగిందని డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు గారు డి.టి.సి.ఓ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వారు తెలియజేసారు.

శ్రీ పాంగి ప్రవీణ్ శ్రీమతి సింగారి కుమార్తె అగు పాంగి ప్రవలిక 2 నెలలు చిన్నారి మరియు శ్రీ పాంగి గోవింద్ శాంతి కుమార్తె అగు పాంగి నిత్య 3 నెలల చిన్నారి మృతికి గల కారణాలను వారి తల్లి దండ్రులకు మరియు గ్రామస్తులకు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగిందని పూర్తి వివరాలను ఉన్నతాకారులకు నివేదించనున్నట్లు తెలియజేసారు.

గ్రామంలో 110 కుటుంబాలు ఉండగా 345 జనాభా నివసిస్తూ ఉన్నారని గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది 60 మందికి వైద్య సేవలను అందించడం జరిగింది వీరిలో 10 మంది జ్వర లక్షణాలతో బాదపడుతున్న వారికి రక్తపూతలు సేకరించి మందులను ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. గ్రామాలలో మలేరియా, డయేరియా, డెంగు మరియు ఇతర అంటువ్యాదులు ప్రభలకుండా వైద్యాధికారి తగుచర్యలు తీసుకోవాలని 3 రోజుల పాటు గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి వైద్య సేవలు అందించాలని మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

ఈ కార్యాక్రమంలో జిల్లా డి.టి.సి.ఓ డా. టి.విశ్వేశ్వర రావు నాయుడు గారు. ఈదులపాలెం పి.హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# అంత రాష్ట్ర రహదారి మార్గంలో రోడ్లు పూర్తిగా గోతులు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నుండి కొమరాడ మీదుగా కునేరు నుండి మూడురాష్ట్రాలకు వెళ్లే అంత రాష్ట్ర రహదారి మార్గంలో గడిచిన రెండు నెలల క్రితం చాలా గొప్పగా మరామ్మతు పనులు చేపట్టిన ప్పటిక్కూడా కొమరాడ మండల కేంద్రం సమీపంలో గల ఈశ్వర దేవాలయం వద్ద అంత రాష్ట్ర రహదారి మార్గాన గతంలో చిన్న గొయ్యి వదిలేయడంతోఇప్పుడు ఆ గొయ్యి పెద్ద గోతి గా మారడంతో ప్రతిరోజూ వాహనదారులు అనేకమంది ఈ రహదారి మార్గంలో గల గోతిలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇలా అయితే మూడు రాష్ట్రాలకు వెళ్లే పార్వతీపురం నుండి కూనేరు వరకు అంత రాష్ట్ర రహదారి మార్గంలో ప్రయాణించే అటు ప్రయాణికులకు ఇటు వాహనదారులకు భరోసా ఎలా కావున వెంటనే కొమరాడ మండల కేంద్రానికి సమీపంలో గల అంతరాష్ట్ర మార్గం లో ఈశ్వరి ఆలయం వద్ద గల పెద్ద గొయ్యి కప్పి అటు వాహనదారులు ఇటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ శు క్రవారం అంత రాష్ట్ర రహదారి మార్గంలో గల గొయ్యి వద్దనుండి సీపీఎం పార్టీ మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ ఏదైనా చిన్న సమస్య ఉన్నప్పుడే దానిని పరిష్కారం చేస్తే పెద్ద సమస్య వరకు దారి తీసే పరిస్థితి ఉండదని దీనికి సంబంధించి గతంలో కునేరు నుండి పార్వతీపురం వరకు గల అంత రాష్ట్ర రహదారి మార్గంలో గొయ్యిలో గోతులు ఏర్పడడం తో పాటు సంవత్సరకాలం పాటు అటు వాహనదారులుఇటు ప్రయాణికులు మూడు రాష్ట్రాలకు వెళ్లే వివిధ వాహనదారులు కురిసిన వర్షాలకు గానూ రోజులు కొలది చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో అనేక విధాలుగా అనేక దఫాలుగా నిరసన కార్యక్రమాలు చేయడంతో కొంత వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పార్వతీపురం నుండి కునేరు వరకు రోడ్డు మరామ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని అయితే కొమరాడ మండల కేంద్రానికి సమీపంలో చిన్న గొయ్యి వదిలివేయడంతో అదిఇప్పుడు పెద్ద గొయ్యి గా మారి అటు వాహనదారులకిఇటు ప్రయాణికులు ప్రతిరోజు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ఇప్పటికే అనేక మంది వాహనదారులు ఈ గోతిలో పడి గాయాల పాలయ్యే పరిస్థితి ఉందని నిన్న కాక మొన్న ఆ గోతుల్లో టూవీలర్ వాహనంపై పార్వతీపురం నుండి రాయగడ వెళ్తున్న ఒక ఫ్యామిలీ గోతిలో పడి గాయాల పాలయ్యే పరిస్థితి ఉందని మెయిల్ ఇలాంటి సందర్భంలో ఇంకా వానలు తుఫానుగాని ఎక్కువైతే ఆ గోతుల్లో పెద్దగుమ్మి ఏర్పడి అటు వాహనదారులకిఇటు ప్రయాణికులు వెళ్లలేని పరిస్థితి కనిపిస్తోందని కావున వెంటనే ఈ మరమ్మతు పనులు చేపట్టామని సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## 37 వేల అడుగుల ఎత్తులో విమానం- నిద్రపోయిన ఇద్దరు పైలట్లు

సూచించిన ఎత్తులోనే ప్రయాణిస్తుంది. అయితే ల్యాండ్ అవ్వాల్సిన రన్‌వేను దాటిపోయిన తర్వాత 'ఆటోపైలెట్ సిస్టమ్' దానంతటదే ఆగిపోతుంది. ఈ విమానంలోనూ ఇదే జరిగింది. చివరికి 'అలారమ్' మోగడంతో వీరిద్దరూ నిద్రలేచారు.

హడావిడిగా నిద్రలేచి చూసుకుంటే ల్యాండ్ కావాల్సిన ఎయిర్ పోర్ట్ దాటేసింది. దీంతో వారు అధికారులతో సంప్రదించారు. చివరికి 25 నిమిషాల తర్వాత విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇదే విషయాన్ని విమానయాన పర్యవేక్షణ సిస్టమ్ 'ఏడీఎస్-డీ' డేటా కూడా నిర్ధారించింది. విమానం ప్రయాణించిన మార్గం ఫొటోని కూడా విడుదల చేసింది. అడీస్ అబాబా ఎయిర్‌పోర్ట్ సమీపంలో విమానం గాల్లో రౌండ్లు కొట్టిన మార్గం ఫొటోలో కనిపిస్తోంది.

## ఖైదీ హత్య కేసులో 15 మందికి మరణశిక్ష

పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.

కసబ్ లాంటి ఉగ్రవాదులకు నిర్భయ లాంటి దారుణ హత్యాచారాల విషయంలో ఉరిశిక్షలను అమలు చేశారు.

ఇక ఇటీవల గోద్రా అల్లర్ల కేసులోనూ యావజ్జీవ పడ్డ ఖైదీలను విడుదల చేశారు. ఇక ఒక హత్యకేసులో ఏకంగా 15 మందికి ఉరిశిక్ష వేయడం దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఈ కేసు ఇప్పుడు చర్చకు దారితీసింది.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం అధ్యక్షతన ప్రజాప్రతినిధులు సమీక్ష

ప్రజా ప్రతినిధుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు, గృహ నిర్మాణాలు పురోగతి, సాగు నీరు వసతి కల్పన, ప్రజా ఆరోగ్యం వంటి తదితర ప్రధాన అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగినది.ఈ సమీక్ష ద్వారా , మినిస్టర్ మరియు కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను జిల్లా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే లు తీసుకు వచ్చి వాటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. ఈ సమీక్షలో కురుపాం శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి ఎమ్మెల్సి సభ్యులు పాలవలస విక్రాంత్ స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాలకొండ ఎమ్మెల్యే శ్రీమతి విస్వాసరాయి కళావతి , జిల్లా వైస్ జెడ్పీ చైర్మన్ మెరిసేర్ల బాబూజీ నాయుడు లతో పాటుగా అధికారులు జిల్లా రేవిన్యూ అధికారి జే వెంకటరావు, పాలకొండ ఐటీడీఏ పీఓ బి నవ్యా, జిల్లా ఇతర ముఖ్య శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ

కార్యక్రమాలను వివరించారు. రికార్డు స్థాయిలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్త సేకరణ జరిపినట్లు తెలిపారు. సభ్యులు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పి.ఆర్.ఎస్.ఐ. కోశాధికారి ఎన్.వి.నరసింహం మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహొత్సవ్ నేటి తరానికి స్వాతంత్ర్య సమర యెధుల త్యాగాలను తెలిపే చక్కటి కార్యక్రమమని పేర్కొన్నారు. పి.ఆర్.ఎస్.ఐ. కార్యక్రమాల నివేదికను సమర్పించారు.

రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ డి.విశ్వేశ్వర వర్మ , కళాధర రాజు, బ్లడ్ బ్యాంక్ చైర్మన్ జి.ఎస్.రాజు, రోటరీ జిల్లా-3020 పూర్వ గవర్నర్ జి. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ప్యారీ షుగర్స్‌లో షార్ట్ సర్క్యూట్

రాష్ట్రంలోని పరిశ్రమల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాల వల్ల ప్రభుత్వానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ చేయాలని సీఎం జగన్ పదే పదే చెప్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు స్పందించడం లేదు.

# విశాఖ సమాచారమ్

శనివారం 20-8-2022


## శ్రీకృష్ణుని గురించి అద్భుతమైన సమాచారం

1. శ్రీకృష్ణుడు 5,252 సంవత్సరాల క్రితం జన్మించాడు
2. పుట్టిన తేది క్రీ. పూ. 18.07.3228 (3228 B.C)
3. మాసం : శ్రావణం
4. తిథి: అష్టమి
5 . నక్షత్రం : రోహిణి
6. వారం : బుధవారం
7. సమయం : రాత్రి గం.00.00 ని.
8 జీవిత కాలం : 125 సంత్సరాల 8 నెలల 7 రోజులు
9. నిర్యాణం: క్రీ పూ 18.02.3102(3102 B.C)
10. శ్రీకృష్ణుని 89వ యేట కురుక్షేత్రం జరిగినది
11 కురుక్షేత్రం జరిగిన 36సం. తరువాత నిర్యాణం
12. కురుక్షేత్రం క్రీ.పూ. 08.12.3139న మృగసిర శుక్ల ఏకాదశినాడు ప్రారంభమై 25.12.3139 న ముగిసినది. క్రీ.పూ 21.12.3139న 3గం. నుంచి 5గం.లవరకు సంభవించిన సూర్య గ్రహణం జయద్రదుని మరణానికి కారణమయ్యెను.
13. భీష్ముడు క్రీ.పూ. 02.02.3138న ఉత్తరాయణంలో మొదటి ఏకాదశినాడు ప్రాణము విడిచెను.
14. శ్రీకృష్ణుడిని వివిధ ప్రాంతాలలో వివిధ నామాలతో పూజిస్తారు. అవి:
మధురలో కన్నయ్య
ఒడిశాలో జగన్నాథ్
మహారాష్ట్ర లో విఠల (విఠోబ)
రాజస్తాన్ లో శ్రీనాధుడు
గుజరాత్ లో ద్వారకాధీసుడు మరియు రాంచ్ఛోడ్
ఉడిపి, కర్ణాటకలో కృష్ణ
15. జన్మనిచ్చిన తండ్రి వసుదేవుడు
16. జన్మనిచ్చిన తల్లి దేవకీ
17. పెంచిన తండ్రి నందుడు
18. పెంచిన తల్లి యశోద
19. సోదరుడు బలరాముడు
20. సోదరి సుభద్ర
21. జన్మ స్థలం మధుర
22. భార్యలు : రుక్మిణీ, సత్యభామ, జాంబవతీ, కాళింది, మిత్రవింద, నగ్నజితి, భద్ర, లక్ష్మణ
23. శ్రీ కృష్ణుడు జీవితంలో కేవలం నలుగురిని మాత్రమే హతమార్చినట్టు సమాచారం. వారు : చాణుర - కుస్తీదారు
కంసుడు - మేనమామ
శిశుపాలుడు మరియు దంతవక్ర - అత్త కొడుకులు
24. శ్రీకృష్ణుని జీవితం కష్టాల మయం. తల్లి ఉగ్ర వంశమునకు, తండ్రి యాదవ వంశమునకు చెందిన వారు.
25. శ్రీ కృష్ణుడు దట్టమైన నీలపు రంగు కలిగిన శరీరముతో పుట్టాడు. గోకులమంతా నల్లనయ్య / కన్నయ్య అని పిలిచేవారు. నల్లగా పొట్టిగా ఉన్నాడని, పెంచుకున్నరాని శ్రీ కృష్ణుడుని అందరూ ఆటపట్టిస్తూ, అవమానిస్తూ ఉండేవారు. తన బాల్యమంతా జీవన్మరణ పోరాటాలతో సాగింది.
26. కరువు, ఇంకా అడవి తోడేళ్ళ ముప్పు వలన శ్రీకృష్ణుని 9 ఏళ్ల వయసులో గోకులం నుంచి బృందావనం కి మారవలసి వచ్చింది.
27. 14-16 ఏళ్ల వయసు వరకు బృందావనం లో ఉన్నాడు. తన సొంత మేనమామ కంసుడిని 14-16 వయస్సులో మధుర లో చంపి తనను కన్న తల్లిదండ్రులను చెరసాల నుంచి విముక్తి కలిగించాడు.
28. తను మళ్ళీ ఏపుడూ బృందావనానికి తిరిగి రాలేదు.
29. కాలయవన అను సింధూ రాజు నుంచి ఉన్న ముప్పు వలన మధుర నుంచి ద్వారకకి వలస వెళ్ళవలసి వచ్చింది.
30. వైనతేయ తెగకు చెందిన ఆటవికులు సహాయంతో జరాసందుడిని గోమంతక కొండ (ఇప్పటి గోవా) వద్ద ఓడించాడు.
31. శ్రీకృష్ణుడు ద్వారకాను పునర్నిర్మించారు.
32. అప్పుడు విద్యాభ్యాసం కొరకు 16-18 ఏళ్ల వయసులో ఉజ్జయినిలో గల సాందీపని యొక్క అశ్రమంకు తరలివెళ్ళెను.
33. గుజరాత్ లో గల ప్రభాస అను సముద్రతీరం వద్ద ఆఫ్రికా సముద్రపు దొంగలతో యుద్ధం చేసి అపహరణకు గురి ఐన తన ఆచార్యుని కుమారుడగు పునర్దత్త ను కాపడెను.
34. తన విద్యాభ్యాసం తరువాత పాండవుల వనవాసమును గురించి తెలుసుకుని వారిని లక్క ఇంటి నుంచి కాపాడి తదుపరి తన సోదరి అగు ద్రౌపదిని పాండవులకు ఇచ్చి పెండ్లి చేసెను. ఇందులో చాలా క్రియాశీలంగా వ్యవహరించెను.
35. పాండవులు ఇంద్రప్రస్థ నగరమును ఏర్పాటు చేసి రాజ్యమును స్థపింపజేసెను.
36. ద్రౌపదిని వస్త్రాపహరణం నుంచి కాపాడెను.
37. రాజ్యము నుండి వెడలగొట్టునపుడు పాండవులకు తోడుగా నిలిచారు.
38. పాండవులకు తోడుగా ఉండి కురుక్షేత్రంలో విజయమును వరించునట్టు చేసెను.
39 ఎంతో ముచ్చటగా నిర్మించిన ద్వారక నగరము నీట మునిగిపోవుట స్వయముగా చూసేను.
40. అడవిలో జర అను వేటగాడి చేతిలో మరణించెను.
41. శ్రీకృష్ణుడు జీవితం విజయవంతమైనదేమీ కాదు. జీవితములో ఒక్క క్షణం కూడా ఎటువంటి సంఘర్షణ లేకుండా ప్రశాంతముగా గడిపినది లేదు. జీవితపు ప్రతీ మలుపులో సంఘర్షణలు మాత్రమే ఎదుర్కొన్నాడు.
43. జీవితములో ప్రతీ వ్యక్తిని, ప్రతీ విషయాన్ని బాధ్యతతో ఎదుర్కొని చివరకు దేనికి / ఎవరికీ అంకితమవ్వలేదు.
అతను గతాన్ని, భవిష్యత్తును కూడా తెలుసుకోగల సమర్థుడు ఐనప్పటికీ తను ఎప్పుడు వర్తమానములోనే బ్రతికాడు.
44. శ్రీకృష్ణుడు ఇంకా అతని జీవితము మానవాళికి ఒక నిజమైన ఉదాహరణ.

# డ్రాపౌట్స్ లేకుండా చూడండి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని , ఆశ్రమ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు . గిరిజన విద్యాసంస్థలో విద్యా ప్రమాణాలు మెరుగు పడాలని చెప్పారు. పాడేరు ఐటిడి ఏ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమా ధికారులు , ప్రధానోపాధ్యాయులు, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8,9,10 వతరగతులలో ఎక్కవగా బడి మానేస్తున్నా రన్నారు . డ్రాపౌట్ళ్ను తగ్గించడానికి సచివాలయ వ్యవస్థను సమర్ధవంతంగా వినియోగించు కోవాలని సూచించారు . ఎంపిడిఓలు, ఎటిడబ్ల్యూ ఓలు ఉపాధ్యాయులతో , వాలంటీర్లతో తరుచూ సమావేశమై విద్యపట్ల తలిదండ్రులకు అవగాహన కల్పించి డ్రాపౌట్ల నిర్మూలనకు కృషి చేయాలని పేర్కొన్నారు . బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని చెప్పారు . అదే విధంగా గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు . క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు . ఆశ్రమ పాఠశాలలను సహాయ గిరిజన సంక్షేమాధికారులు తరుచూ తనిఖీలు చేసి నివేదికలు సమర్పించాలన్నారు . వైద్యాధికారులు, ఎ ఎన్ ఎంలు , ఆశ వర్కర్ల ఫోన్ నంబర్లను ఆయా విద్యా సంస్థల్లో అందుబాటులో ఉంచాలన్నారు . ఎ ఎన్ ఎంలు ప్రతీ వారం ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలన్నారు. వైద్య సేవలపై సంబంధిత అధికారులు , క్షేత్ర స్థాయి సిబ్బంది సక్రమంగా స్పందించక పోతే ఐటిడిఏ పిఓ , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలన్నారు . ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించడానికి ముందుగానే షెడ్యూలు సిద్ధం చేసుకుని ప్రకటించాలన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలన్నారు . గిరిజన విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలన్నారు . డిప్యూటీ వార్డెన్లు విద్యార్థుల ఆరోగ్య బాధ్యతలు చేపట్టాలన్నారు . ఉపాధ్యాయులను , వాలంటీర్లను ఒకటికి పదిసార్లు గ్రామాలకు పంపించి విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఉపాధ్యాయులు అనధికార గైర్హాజరైతే తీవ్రంగా పరిగణిస్తామని పేర్కొన్నారు . అవసరమైతే సెలవు పెట్టుకోవాలేగాని గైర్హాజరైతే సహించేది లేదని హెచ్చరించారు. అనధికార గైర్హాజరును మోసపూరిత చర్యగా, నేరంగా పరిగణించి నేరుగా ముఖ్య కార్యదర్శికి నివేదించి సరెండరు చేయడం జరుగుతుందన్నారు . పని చేసే వారిని ప్రోత్సహిస్తామని, పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు . ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల సమస్యలను ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృ ష్టికి తీసుకుని రాగా కలెక్టర్ స్పందిస్తూ గ్యాస్ బండలు , బియ్యం సకాలంలో సరఫరా చేయాలని జిసిసి అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు బల్క్ గా సరఫరా చేసే పెరుగు 15 రోజులకు ఒక్కసారి కాకుండా రెండు మూడు రోజు ఒక్కసారి సరఫరా చేయిస్తామన్నారు. ఎక్కవ మంది విద్యార్థులను ఒకే సారి అసుపత్రికి తీసుకు వెళ్లాల్సిన పరిస్థితులలో అందుకు అయ్యే ఖర్చులను భరిస్తామన్నారు. సికిల్సెల్ ఎనిమియా గుర్తిస్తే వారికి ఫింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు . ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు , 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఐటీడీఏ పీవోను తక్షణమే బదిలీ చేయాలి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ను పాడేరు ఐ టి డిఏ నుండి తక్షణమే బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటన డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పాడేరు ఐటీడీఏలో విధులు లో చేరినప్పటి నుండి ఆదివాసుల పట్ల వివక్షత చూపుతున్నారని, ఏదైనా సమస్య పై ఆదివాసులు ఐటీడీఏ పీవోని కలిసిన సందర్భంలో ఆదివాసులపై కుల దురాహంకారంతో వివక్షత చూపుతున్నారని ,హేళనగా మాట్లాడుతున్న పరిస్థితి ఉందని, అదేవిధంగా ఆదివాసి ప్రాంతంలో 1/70 చట్టం ఉల్లంఘన అవుతున్న కనీసం దానిమీద మాట్లాడకుండా ఒక%ూ=% కేసు కూడా నమోదు చేయలేదు .ఆదివాసుల సంక్షేమం పూర్తిగా విస్మరించి ఆదివాసుల ప్రజాధనం వృధా చేస్తూ ఆదివాసుల అభివృద్ధి ఖర్చు పెట్టకుండా పిఓ పెంచుకుంటున్న ఆవు కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఒక షెడ్డు బోరు కోసం ఖర్చుపెట్టిన పరిస్థితి . మరియు తాను నివాసం ఉంటున్న బంగ్లాలో కూడా లక్షలాది రూపాయలు ఆదివాసుల డబ్బులను ఖర్చు పెట్టి సోకులు చేసుకుంటున్న పరిస్థితి ఉందని, అదేవిధంగా ప్రభుత్వం కేటాయించిన వాహనం కాకుండా లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వాహనం కొనుగోలు చేసి జల్సాలు చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఐటీడీఏలో ఏర్పడిందని వారన్నారు. అదేవిధంగా ఆదివాసి ప్రాంతంలో టూరిజం పేరుతో వస్తున్న ఆదాయం లిఅరకువేలి పద్మపురం గార్డెన్, గిరిజన మ్యూజియాంలో వస్తున్న ఆదాయం మరియు డుంబ్రిగుడ చాపరాయి లో వస్తున్న టెండర్ ఆదాయం ఆ లెక్కలు చూపించవలసిన అవసరం ఉంది కానీ ఆ ఆదాయం ఏమవుతుందో కూడా అర్థం కాని పరిస్థితిలో ఉందని ,ఐటీడీఏ పీవో పద్మపురం గార్డెన్,మ్యూజియం లో వస్తున్న కోట్లాది రూపాయిలతో వ్యక్తి గత సోకులుదుబారాపై ఖర్చులపై విచారణ జరపాలని వారన్నారులిఅక్కడ పనిచేస్తున్న ఎస్.హేన్.టిసి కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేకుండ పస్తులతో ఉంచుతున్న పివోపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో గిరిజన సంఘాలు గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, విద్య,మౌలిక సదుపాయాలపై ప్రశ్నిస్తున్నా గిరిజన సంఘాలు ప్రవేశం పై నిషేధం విదుస్తున్న పీవో వైకిరి దుర్మార్గం దీనిపై అందరం వ్యతిరేకిస్తున్నామని ఇచ్చిన సర్క్యులను తక్షణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. పిఓపి పై వస్తున్నారు ఆరోపణాలు దారి మళ్ళించడానికి పాఠశాలలో విద్యార్థి ,గిరిజన సంఘాలు మీడియా ప్రతినిధులను అనుమతించరాదని సర్క్యులర్ జారీ చేశారని వారు అన్నారు. ఆదివాసీల దినోత్సవం రోజున గిరిజన ఎస్టీ కమిటీ మెంబర్ సభ్యురాలైన జంపరంగి లిల్లీకి మత్యరాస విశ్వేశ్వర రాజుకి కొర్ర రామలక్ష్మి గారికి వేదికపైకి పిలవకుండ మరియు ఐటీడీఏ గవర్నర్ బాడీ సభ్యులైన ఏజెన్సీ జడ్పీటీసీ, ఎంపీపీ లను అవ్వనించని గిరిజన వ్యతిరేకి ఐటీడీఏ పీవో ను వెంటనే సరెండర్ చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అరకువేలి ట్రైబల్ మ్యూజియం ఎదురుగా షాపింగ్ లో గిరిజన నిరుద్యోగులకు లక్ష డిపాజిట్, నెలకు పదివేలు రూపాయిలు అద్దె డబ్బులు గిరిజన



నిరుద్యోగుల నుండి ముక్కుపిండి వసూలు సేస్తున్న గిరిజన వ్యతిరేకి పివోపై చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య మరియు ఏఐవైఎఫ్ సంఘం డిమాండ్ చేస్తుంది. ఆదివాసుల నిధులతో వ్యక్తిగత సోకులకు దుబారకు పాల్పడు తున్న మరియు ఆదివాసి ప్రజాప్రతినిధులకు, ఆదివాసి సంఘాలకు వివక్షకు పాల్పడుతున్న పీవో పై విచారించి చర్యలు తీసుకోవాలని,ఐటీడీఏ నిబంధనల ప్రకారం ప్రాజెక్టు అధికారంటే ఆదివాసి ఇంటి యజమానిగ పాలన చెయ్యాల్సిన పీవో ఆదివాసుల వ్యతిరేకంగా, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహారం చేస్తున్న పీవో, మరియు అతని ముఖ్య అనుసరుడైన పి ఓ సి సి పవన్‌ను ఐటీడీఏ చరిత్రలోనే సుడలేదని ఆదివాసులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఐటీడీఏ పీవో పై ఆదివాసి ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ లు స్పందించాలని వారు ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మూవ్వాల లక్ష్మణరావు, రాజు చంటి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను, గిరిజన మహిళను కించపరిచిన వైసీపీ గూండా పై కఠిన చర్యలు తీసుకోవాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జాతీయ జెండాను, గిరిజన మహిళను కులం పేరుతో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి డిమాండ్ చేశారు.

అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు :బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి మాట్లాడుతూ ఈ నెల 13 వ తారీఖున హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల మండలం, రాయి పల్లి గ్రామం లో ఇంటిటికీ జాతీయ జెండాలను గిరిజన నాయకురాలు బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి ఉచితం గా పంచుతున్న సందర్బంలో అక్కడికి వచ్చిన వైసీపీ గూండా బత్తుల సత్యనారాయణ జాతీయ జెండా పై కించపరుస్తూ మాట్లాడటం తో ఎందుకు అలా మన జాతీయ జెండాను కించపరుస్తున్నారు, మీకు జాతీయ జెండా పై గౌరవం లేదా అనగా నీకేం తెలుసే కొండ జాతి దాన అంటూ బహిరంగంగ కులం పేరుతో దూసించినట్లు తమ దృష్టికి వచ్చింది అని,దీనిని బీజేపీ పార్టీ తరుపున ఒక గిరిజన మహిళా నాయకురాలిగా తాము తీవ్రంగా కండిస్తున్నామని అన్నారు, కులం పేరు తో తమ నాయకురాలిని దూశించినందున వైసీపీ గూండా బత్తుల సత్య నారాయణ పై ఎస్, సి, ఎస్. టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని, జాతీయ జెండానుకించపరుస్తూ మాట్లాడినందున అతినిపై కఠిన చర్యలు తీసుకోవలని, అతను బహిరంగంగ దేశ ప్రజలకు, గిరిజన జాతికి క్షమాపణ లు చెప్పాలని,లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు,ఈ కార్యక్రమం లో మహిళా నాయకురాలు తాంగుల కళావతి తదితరులు పాల్గొన్నారు

## పంచగ్రామాల భూములు దేవస్థానానివి కాదు !

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పంచగ్రామాల భూముల విషయంలో నిన్న గౌరవ హై కోర్టులో వాదనలు జరిగినట్లు, దానిపై దేవస్థానం భూమిని మీరేలా రెగ్యులరైజ్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించినట్లు, ఈ నెల 25న మరలా ఈ కేసు విచారిస్తామని చెప్పినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి.

ఈ కేసులో ఉన్న పెద్ద లోపమేమిటంటే, అటు వాది, ఇటు ప్రతివాదిలిద్దరూ కూడా ఈ భూములన్నీ సింహాచలం దేవస్థాననివేనని ఆమోదించినవారే. అటువంటప్పుడు కోర్టు ఆ అభిప్రాయానికి రావడం సహజమే. కానీ అసలు వాస్తవమేమిటంటే, ఈ భూములు దేవస్థాననివేమీ కాదు. ఈ భూములపై హక్కులను సంక్రమింపచేస్తూ, 1996,97 సంవత్సరాలలో పెందుర్తి, చినగదిలి తహసీల్దార్లు దేవస్థానానికి ఇచ్చిన పట్టాలు మినహా, దేవస్థానం వద్ద మరే ఇతర ఆధారాలు లేవు. ఈ పట్టాలు చెల్లవని, ఇదే హై కోర్టు ఆదేశానుసారం వేసిన కేసులో 2010 లోనే విశాఖ ఆర్డీఓ గారు తీర్పు చెప్పారు. మరలా సమగ్ర సర్వే చేపట్టమని ఆర్డర్ జారీ చేశారు. ప్రభుత్వం ఆ పనేమీ నేటికీ చేయలేదు. ఇదే హై కోర్టులో 2014 లో సిపిఎం పార్టీ ఇక్కడి భూములపై జరిగిన అవకతవకలపై వేసిన మరో కేసులో ఉన్నత స్థాయి విచారణ చేపట్టి ఆరు నెలలలోగా తమకు నివేదిక ఇవ్వాలని హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దరిమిలా ప్రభుత్వం నియమించిన ముగ్గురు సభ్యుల ఉన్నతాధికారుల కమిటీ కూడా ఈ పట్టాలు సక్రమం కాదని నివేదించింది. దీనిపై కూడా ప్రభుత్వం నేటికీ ఏ చర్యా తీసుకోలేదు. 1903 గిల్ మన్ సర్వే తరువాత ఈ భూములపై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక సమగ్ర సర్వే జరగలేదు. ఆ సర్వే రిపోర్టులో రైతుల హక్కులపై స్పష్టమైన ఆధారాలున్నాయి. కానీ దేవస్థానం వద్దే ఏ ఆధారాలు లేవు.

ఈ వాస్తవాలన్నింటినీ మేం గౌరవ హై కోర్టు దృష్టికి తీసికువెళతాం. ఈ విషయాలన్నీ పరిగణనలోనికి తీసుకున్న తరువాత మాత్రమే కోర్టు అంతిమ తీర్పు వెలువడుతుందని భావిస్తున్నాం.

# ఆగస్టు 23 విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి!

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 23 న జరగబోయే విద్యా సంస్థల బంద్ పోస్టర్ ను పీడీఎస్ఓ ఎస్ఎఫ్ఐ మరియు ఆధ్వర్యంలో ఈ రోజు చోడవరంలో ఎస్సి బాలుర వసతిగృహం విద్యార్థులతో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ జిల్లా నాయకులు సియ్యాద్రి రుద్రి మాట్లాడుతూ ఈ క్రింది డిమాండ్ల కొరకు జరిగే రాష్ట్ర బంద్ ను విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు.

నూతన విద్యా విధానంరద్దు చేయాలి. 3,4,5 తరగతులను హై స్కూల్లో విలీనం ఆపాలి.జీఓ 84,85,112,128 లను రద్దు చేయాలి. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచాలి. పెంచిన బస్ పాస్ ధరలను తగ్గించాలి.



ఈ కార్యక్రమంలో లో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. శ్రీనివాస్, రాము మరియు పీడీఎస్ఓ నాయకులు ప్రసాద్,పూర్ణ, వాసు తదితర హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యానవ వన మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈనెలాఖరు నాటికి ఉద్యాన వన మొక్కలు నాటే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు . చెరువులు ఉన్న ప్రతీ గ్రామ పంచాయతీలో అమృత్ సరోవర్ కింద చెరువులను అభివృద్ధి చేయాలని సూచించారు పాడేరు లో 11 మండలాల ఎంపిడి ఓ లు , ఉపాధి హామీ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులతో ఐటిడిఏ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత సరోవర్ పనులు వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న మిషన్ అమృత్ సరోవర్ , లేబర్ మొబలైజేషన్ , జగనన్న స్వచ్ఛ సంకల్పం , చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ , జాబ్ కార్డుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ఉపాధి హామీ అధికారులు ఎంపిడి ఓలతో సమీక్షించారు . పారిశుద్ధం పై



సంతృప్తి వ్యక్తం చేసారు . పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేధం , పరిశుభ్రత పై బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు . గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సిసిడిపి , ఎస్సిఎ టు ఎల్ డబ్ల్యూఇ , ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్సు పనుల పురోగతి , తాజంగి స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియం నిర్మాణలపై సమీక్షించారు . పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయ భవనాలు , అంగన్వాడీ కేంద్రాలు పురోగతిపై ఆరా తీసారు . చింతపల్లి మండలం జాజులపాలెం నుండి అంజలి శనివారం , పెదబయలు మండలం గుల్లాలి నుండి కోండ్రుం రహదారిపనులు , జామిగుడ రోడ్డు పనులపై పంచాయతీ రాజ్ , పి ఐ యు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లి - సీలేరు ప్రధాన రహదారి నిర్మిణాపు పనులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాడు నేడు పనుల ఏస్థాయిలో ఉన్నాయని రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు . మిషన్ కనెక్ట్ పాడేరు , మన బడి నాడు నేడు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్ ఎం రాజు , కె.వేణుగోపాల్ , ఉపాధిహామీ ఎపిడి జె . గిరిబాబు , 11 మండలాల ఎంపిడి ఓలు , ఎపి ఓలు , ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# షుగర్ పేషెంట్స్.. పెసరపప్పు తింటే మంచిది..!



ప్రతి రోజూ మన డైట్‌లో పప్పు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. పప్పులో ప్రోటీన్, విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కంది పప్పు, మసూర్ పప్పు, శనగ పప్పు, బఠాణీ ఇలా చాలా రకాలు ఉంటాయి. ఇవి రుచిలోనే కాదు.. పోషకాలలోనూ గొప్పగా ఉంటాయి. అయితే, పప్పుల్లో.. పెసర పప్పు గురించి ప్రత్యేకం చెప్పుకోవాలని నిపుణులు అంటున్నారు. పెసర పప్పు మన ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో సహాయపడుతుంది. అయుర్వేదంలో పెసర పప్పును.. 'క్వీన్ ఆఫ్ పల్సెస్ ' (పప్పుల రాణి) అని అంటారు.

పెసర పప్పులో ప్రోటీన్, పొటాషియం, ఐరన్, విటమిన్-బి6, నియాసిన్, ఫోలేట్ ఉంటాయి. దీనిలో ఫ్లేవనాయిడ్‌లు, ఫినోలిక్ యాసిడ్స్, ఆర్గానిక్ యాసిడ్స్, అమైనో యాసిడ్స్, కార్బోహైడ్రేట్స్, లిపిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. పెసర పప్పులో యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్, యాంటీహైపెర్టెన్సివ్, యాంటిట్యూమర్ లక్షణాలు ఉన్నాయి. పెసర పప్పును క్రమం తప్పకుండా మన ఆహారంలో తీసుకుంటే.. ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

పెసర పప్పు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, దానిని ఎలా తినాలో వివరిస్తూ.. ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ ఇన్‌స్టా గ్రామ్‌లో స్టోరీ షేర్ చేశారు. పెసర పప్పు.. సూపర్ ఫుడ్ అని అన్నారు. ఇందులో ఉండే పోషకాల కారణం, దీన్ని క్రమం తప్పకుండా తినాలని ఆయుర్వేదం సూచిస్తుందని చెప్పారు. పెసర పప్పు.. మిగిలిన తృణధ్యాన్యాలతో పోలిస్తే త్వరగా జీర్ణమవుతుందని అన్నారు. తక్కువ మొత్తంలో గ్యాస్ ఉత్పత్తి చేస్తుంది, మెదడుపై సాత్వకి ప్రభావం చూపుతుందని డా. దీక్షా భావ్‌సర్ చెప్పారు. పెసర పప్పు వండే ముందు నానబెటితే మంచిదని అన్నారు. నానబెడితే వాటి నుంచి ఫైటిక్ యాసిడ్ తొలగి, మరింత సులభంగా జీర్ణం అవుతుంది, దానిలోని పోషకాలను శరీరం పూర్తిగా గ్రహిస్తుంది.

**షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..** డయాబెటిక్ పేషెంట్స్ పెసర పప్పు తింటే మంచిదని డా. దీక్షా భావ్‌సర్ అన్నారు. పసర పప్పు రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు. పసర పప్పులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్ లక్షణాలున్నాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గించడానికి సహాయపడతాయి.

**బరువు తగ్గుతారు..** పెసర పప్పు శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. దీనిలో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ ఆకలని నియంత్రిస్తుంది. పెసరపప్పు తింటే.. పదే పదే ఆకలిగా అనిపించదు. ఇది మీ డైట్‌లో చేర్చుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుంది. పెసర పప్పులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి.

**ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది..** మీకు శరీరంలో ఏ ప్రాంతంలో అయిన ఇన్ఫ్లమేషన్ (మంట, నొప్పి) సమస్య ఉంటే, పసర పప్పు తింటే మేలు జరుగుతుంది. పెసర పప్పులో ఉండే వైటెక్సిన్, గల్లిక్ యాసిడ్, ఐసోవిటెక్సిన్ వంటి పాలీఫెనాల్స్‌కు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంట, నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. అర్థరైటిస్ సమస్య ఉన్నవారు పెసర పప్పు తింటే.. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందని డా. ధీక్ష భావ్‌సర్ అన్నారు.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** పెసర పప్పు తింటే రక్తంలో కొలెస్ట్రాల కరుగుతుందని డా. దీక్షా భావ్‌సర్ అన్నారు. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు, క్రమం తప్పకుండా వారి డైట్‌లో పెసర పప్పు చేర్చుకుంటే మంచిది.

**యంగ్‌గా ఉంటారు..** పెసర పిండి, ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటే చర్మం మిలమిల మెరుస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెసర పిండి మొటిమలు, తామర, దురద నుంచి ఉపశమనం ఇస్తుంది.

# రోజూ ఒక గుప్పెడు 'వాల్ నట్స్' తినండి



మీరు మరియు మీ భాగస్వామి గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్నారా మరియు గర్భం ధరించడంలో ఇబ్బంది పడుతున్నారా? ఎటువంటి గర్భనిరోధకం లేకుండా రెగ్యులర్ సెక్స్ చేసినప్పటికీ మీరు గర్భం దాల్చలేకపోతే, మీ స్పెర్మ్ కారణమని చెప్పవచ్చు. మగవారి స్కలనంలో శుక్రకణాల సంఖ్య 40 శాతం కంటే తక్కువగా ఉంటే, అది గర్భం దాల్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. మీ వృషణాలు ఆరోగ్యంగా లేవని మీరు అనుకుంటే, మీ వృషణాలను తిరిగి మంచి ఆకృతిలోకి తీసుకురావడానికి సహాయపడే కొన్ని ఆహారాలు ఉన్నాయి.

స్పెర్మ్ సరైన ఆకారం మరియు నిర్మాణంలో ఉన్నట్లయితే మాత్రమే అవి స్త్రీ పునరుత్పత్తి మార్గంలోకి ఈదుతాయి మరియు గుడ్డుతో కలిసిపోతాయి. స్పెర్మ్ ఆకారం మరియు చలనశీలతను మెరుగుపరచడానికి అద్భుతమైన ఆహార పదార్థం ఉంది. ఇది వాల్‌నట్‌లు. ప్రతిరోజూ కొన్ని వాల్‌నట్‌లను తినడం వల్ల స్పెర్మ్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గర్భధారణ అవకాశాలను పెంచుతుంది.

వాల్‌నట్‌లు మరియు స్పెర్మ్ ఆరోగ్యం మధ్య సంబంధం

పురుషుల స్పెర్మ్ ఆరోగ్యం క్రింది కారకాల ద్వారా నిర్ణయించబడుతుంది. అవి:

స్పెర్మ్ కౌంట్, స్పెర్మ్ చలనశీలత, స్పెర్మ్ రూపం.

ప్రతిరోజూ కొన్ని వాల్‌నట్‌లను తినడం (ఒంటరిగా లేదా ఇతర గింజలతో తినడం) మెరుగైన స్పెర్మ్ ఆకారం, పరిమాణం, చలనశీలత మరియు జీవశక్తితో ముడిపడి ఉంది. ఎందుకంటే వాల్‌నట్స్‌లో ఒమేగా-3 మరియు ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి స్పెర్మ్ మొటిలిటీని మెరుగుపరుస్తాయి మరియు స్పెర్మ్ కౌంట్‌ను పెంచుతాయి.

**అధ్యయనం** : ఒక అధ్యయనంలో, పరిశోధకులు 117 మంది ఆరోగ్యకరమైన పురుషులపై వాల్‌నట్‌ల ప్రభావాలను పరిశీలించారు. అధ్యయనంలో పాల్గొనేవారు 2 గ్రూపులుగా విభజించబడ్డారు. 59 మందితో కూడిన బృందానికి ప్రతిరోజూ తినడానికి 75 గ్రాముల వాల్‌నట్‌లు ఇచ్చారు. ఇదిలా ఉండగా, 58 మందితో కూడిన ఇతర బృందం ఎలాంటి గింజలు తినకూడదని ఆదేశించింది. వాల్‌నట్‌లను తిన్న పురుషులు వారి స్పెర్మ్ చలనశీలతను మరియు ఆకృతిని మెరుగుపరచడమే కాకుండా, వారి స్పెర్మ్‌లో కొన్ని మాత్రమే అసాధారణతలను కలిగి ఉన్నాయి.

అయితే, ఈ అధ్యయనంలో ఒక లోపం ఏమిటంటే, పాల్గొనేవారు ఆరోగ్యంగా ఉన్నారు మరియు సంతానోత్పత్తి సమస్యలు లేవు. కాబట్టి వాల్‌నట్‌ల ప్రయోజనాలు సంతానోత్పత్తి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు విస్తరిస్తాయో లేదో స్పష్టంగా తెలియదు.

ఒమేగా -3 మరియు ఒమేగా -6 కొవ్వు ఆమ్లాల పాత్ర

ముందే చెప్పినట్లుగా, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 మరియు ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలు వీర్యంలో యాంటీఆక్సిడెంట్ చర్యను పెంచుతాయి మరియు స్పెర్మ్ సాంద్రతను పెంచుతాయి. ఫలితంగా, స్పెర్మ్ కౌంట్, ఆకారం మరియు చలనశీలత మెరుగుపడతాయి.

**అక్రోట్లను ఎలా తినాలి?** వాల్ నట్స్ తినడానికి రుచికరంగా ఉంటాయి కాబట్టి, వాటిని అలాగే తినడం ఉత్తమ ఎంపిక. లేకపోతే, మీరు సలాడ్లు, లడ్డూలు, మఫిన్లు లేదా తేనెతో తినవచ్చు.

**స్పెర్మ్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఇతర ఆహారాలు** : వాల్‌నట్‌లతో పాటు, స్పెర్మ్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలలో టమోటాలు, బచ్చలికూర, గుడ్లు, బ్రోకలీ, ఆస్పరాగస్, అరటిపండ్లు, దానిమ్మ, నారింజ, అవకాడో, వెల్లుల్లి మరియు గుమ్మడికాయ గింజలు ఉన్నాయి. మీరు గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ రోజువారీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చుకోండి. ఇది సంతానోత్పత్తిని మెరుగుపరుస్తుంది మరియు గర్భధారణ అవకాశాలను పెంచుతుంది. వాల్‌నట్‌లను తినే ముందు, మీరు వాటికి అలెర్జీని కలిగి ఉన్నారో లేదో పరీక్షించుకోండి. ఎందుకంటే ట్రీ నట్ అలెర్జీ ఉన్నవారు వాల్‌నట్‌లను తింటే, అది పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. అదనంగా, ఎల్లప్పుడూ వాల్‌నట్‌లను మితంగా తినండి. అతిగా తింటే కడుపు ఉబ్బరం, విరేచనాలు వస్తాయి.

వాల్‌నట్‌లను తినడం వల్ల స్పెర్మ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడవచ్చు, అయితే వాటిని తినడం మాత్రమే సరిపోదు. స్పెర్మ్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా వంటి వ్యాయామాలను జోడించడం మంచిదని నమ్ముతారు. అది కూడా బాడీ బెండింగ్ మరియు ఇన్వర్షన్ పొజిషన్స్ వంటి యోగ స్థానాలు ప్రయోజనకరంగా పరిగణించబడతాయి.

# మీరు ఊపిరి పీల్చుకున్నప్పుడు మీ శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయి

మనమందరం నీటిలో ఊపిరిని పట్టుకుని ఆడతాము, ఇది ఒక రకమైన ప్రధాన స్రవంతి క్రీడ. మన శ్వాసను ఎక్కువసేపు పట్టుకోవడం వల్ల స్వచ్ఛందంగా అప్నియా వస్తుంది. ఇది సరైన శిక్షణ ద్వారా మాత్రమే సాధించబడుతుంది. లేదంటే మీ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది.

ఒక ఆరోగ్యకరమైన యువకుడు వారి శ్వాసను ఒకటి నుండి రెండు నిమిషాలు పట్టుకోవచ్చు. ఇంతకు మించిన పెరుగుదల మిమ్మల్ని ప్రమాదంలో పడేస్తుంది.

మీ ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి మన శరీరంలోకి తాజా ఆక్సిజన్ ప్రవాహం లేనప్పుడు, మీ రక్తంలో ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది. అంటే మన మెదడు మరియు అవయవాలు పనిచేయడానికి అవసరమైన ఆక్సిజన్ అందడం లేదు. మన మెదడు హైపోక్సిక్ స్థితికి చేరుకున్నప్పుడు సంభవించే మొదటి లక్షణాలు గందరగోళం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం మరియు సమన్వయ లోపాలు.

మీ కార్బన్-డయాక్సైడ్ స్థాయిలు పెరుగుతాయి మీరు మీ శ్వాసను నియంత్రించడం ప్రారంభించినప్పుడు మీ శరీరంలో ఆక్సిజన్ పరిమాణం తగ్గడం ప్రారంభమవుతుంది, మరోవైపు కార్బన్-డయాక్సైడ్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. మనం ఊపిరి పీల్చుకున్నప్పుడు మన శరీరం నుండి కార్బన్-డయాక్సైడ్ విడుదలవుతుంది. కాబట్టి మనం దానిని అడ్డుకున్నప్పుడు మనం వెంటనే ఆక్సిజన్‌ను పొందేలా నడపబడతాము. నీటి



అడుగున శ్వాసను నియంత్రించినప్పుడు దాని పరిమాణం పెరగదు.

మెదడు దెబ్బతింటుంది దీర్ఘకాలిక శ్వాస నియంత్రణ రక్తప్రవాహంలో ప్రోటీన్ S100B మొత్తాన్ని పెంచుతుంది. ఇది మెదడుకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. కానీ అదృష్టవశాత్తూ ఇది తాత్కాలికమైనది. శ్వాసను పునఃప్రారంభించిన తర్వాత, ఈ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. ఈ అధ్యయనం యొక్క ఫలితాల ప్రకారం స్వచ్ఛంద ఉక్కిరిబిక్కిరి కేంద్ర నాడీ వ్యవస్థ యొక్క సమగ్రతను ప్రభావితం చేస్తుంది మరియు దానిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

మీరు సమన్వయాన్ని కోల్పోవచ్చు శ్వాస తీసుకోవడం పరిమితం అయినప్పుడు అది మీ రక్తంలో లాక్టేట్ మొత్తాన్ని పెంచుతుంది. లాక్టిక్ ఆమ్లం కండరాల తిమ్మిరి మరియు సుదీర్ఘమైన లేదా తీవ్రమైన వ్యాయామం సమయంలో సమన్వయం కోల్పోవడానికి బాధ్యత వహిస్తుంది. మీ కండరాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఇది జరుగుతుంది.

మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి దీర్ఘకాలం పాటు మీ శ్వాసను పట్టుకోవడం వలన మీ రక్తంలో చక్కెర స్థాయిలను తక్షణమే పెంచవచ్చు. డైవర్లు నీటిలోకి దూకినప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మన శరీరంలో ఆక్సిజన్ స్థాయి తగ్గినప్పుడు రక్తంలో చక్కెర ఎందుకు పెరుగుతుందనేది ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్న.

మీ రక్తపోటు పెరుగుతుంది మీరు మీ శ్వాసను నియంత్రించినప్పుడు, మీ హృదయ స్పందన మందగిస్తుంది. మీ హృదయ స్పందన రేటు తగ్గినప్పుడు, మీ రక్తపోటు భర్తీ చేయడానికి పెరుగుతుంది. ఇది మన శరీరంలోని రక్తనాళాల ద్వారా జరుగుతుంది. శ్వాస నియంత్రణలో ఉన్న మూడు నిమిషాల్లోనే రక్తపోటు పెరగడం ప్రారంభమవుతుంది.

మరణం సంభవించవచ్చు నీటి అడుగున శ్వాసను పరిమితం చేసే ప్రమాదం ఏమిటంటే అది మిమ్మల్ని చంపేస్తుంది. పిల్లలు నీటి అడుగున వారి శ్వాసను పట్టుకున్నప్పుడు, వారి ఛాతీపై ఒత్తిడి వారి రక్త నాళాలు గుండె యొక్క కుడి వైపుకు రక్త ప్రవాహాన్ని నిలిపివేస్తుంది. దీంతో వారి గుండె రక్తాన్ని పంప్ చేయలేకపోతుంది. దీంతో వారు చనిపోయే అవకాశం ఉంది. ఈ నియమం పెద్దలకు కూడా వర్తిస్తుంది.

# మీ కళ్ళు ఇలా ఉంటే హైబీపి ఉందో లేదో చెక్ చేసుకోండి



అధిక రక్తపోటుని గుర్తించడానికి ఉత్తమ మార్గం ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం. దీనిని ఇంట్లో కూడా చెక్ చేసుకోవచ్చు. మీకు హైబీపి ఉంటే కొన్ని లక్షణాలు ఉంటాయి. కళ్ళను చూసి చెప్పేయొచ్చు. ఆ తర్వాత డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వొచ్చు.

**కళ్ళు ఎర్రగా..** మీ కళ్ళలో ఎర్రని మచ్చలు హైబీపి లక్షణం అనుకోవచ్చు. ఇవి రక్తనాళాల్లో వచ్చే సమస్య కారణంగా ఏర్పడతాయి. మీ కళ్ళు కాసేపటి వరకూ ఎర్రగా ఉంటే వాటిని చెక్ చేసుకోవడం మంచిది. అధిక రక్తపోటు ఉంటే దృష్టి సమస్యలు కూడా ఉంటాయి. ఇది హైపర్ టెన్సివ్ రెటినోపతి అనే సమస్యకి దారి తీస్తుంది. దీనిలో రక్త నాళాల గోడలు చిక్కగా, రక్తప్రవాహాన్ని పరిమితం చేస్తాయి. రెటీనా కూడా వాచిపోయి రక్తనాళాలు లీక్ అవుతాయి.

**ఈ లక్షణాలు కూడా..**

కళ్ళు మాత్రమే కాకుండా ఈ లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఛాతీలో నొప్పి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. మూత్రంలో రక్తం. మీ ఛాతీ, మెడ, చెవుల్లో దడగా అనిపించడం. తీవ్రమైన తలనొప్పి. ముక్కునుండి రక్తం కారడం. అలసట.

**బీపి ఎంత ఉంటే మంచిదంటే..** బీపిని రెండు విధాలుగా చూస్తారు. సిస్టొలిక్ ప్రెజర్, ఇది అధిక సంఖ్య, డయాస్టొలిక్ ప్రెజర్ ఇది తక్కువ సంఖ్య. మీ రీడింగ్ 140/90 మిల్లీమీటర్లు అంతకంటే ఎక్కువగా ఉంటే హైబీపి, 80 సంవత్సరాలకంటే ఎక్కువ వయసు ఉన్నవారికి 150/90 కంటే ఎక్కువగా ఉంటే హైబీపిగా చెబుతారు. సాధారణంగా 90/60, 120/80 మధ్య ఉండడం మంచిది. మీ బీపి స్థాయిలను క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి. సరిగ్గా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోండి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** అధిక రక్తపోటుకి దారితీసే కారకాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీకు వీటిలో ఏవైనా ఉంటే మొదటిస్థానంలో హైబీపిని కంట్రోల్ చేయడానికి జాగ్రత్తలు తీసుకోవాలి. అధిక బరువు కలిగి ఉంటే వ్యాయామం చేయాలి. లేకపోతే బీపి పెరిగే అవకాశం ఉంది. ఉప్పు తినడాన్ని తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. మద్యం, కాఫీని తగ్గించాలి, ధూమపానానికి దూరంగా ఉండాలి. 65 ఏళ్ళు పైబడిన వారు, కుటుంబంలో హైబీపి ఉన్నవారు జాగ్రత్తపడాలి. వయసు పైబడిన వారు ఎప్పటికప్పుడు బీపిని కంట్రోల్ చేసే నివారణ మార్గాలు తీసుకోవాలి. తగినంతగా నిద్రపోవడం చేస్తుండాలి. నిద్ర లేకపోవడం వల్ల కూడా బీపి పెరుగుతుందని గుర్తుపెట్టుకోండి.

మీ బీపిని కంట్రోల్ చేసేందుకు ఆరోగ్యకరమైన కొన్ని లైఫ్ స్టైల్ మార్గాలు ఉన్నాయి అవేంటంటే..

ఉప్పుని తక్కువగా వాడండి. సహజ, స్థానిక, కాలానుగుణ ఆహారాలతో కూడిన అంటే ఎక్కడ ఉంటున్నామో ఆ టైమ్‌ని పాటిస్తూ అక్కడ దొరకే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం. ఆల్కహాల్‌కి దూరంగా ఉండడం. అధిక బరువుని కంట్రోల్ చేసుకోవడం. ప్రతిరోజూ వర్కౌట్ చేయడం. కెఫిన్ శాతాన్ని తగ్గించడం. ధూమపానానికి దూరంగా ఉండడం.

# తినడానికి పిల్లలు ఆసక్తి చూపించట్లేదా?



చిన్న పిల్లల ఆరోగ్యం చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది. వారి ఎదుగుదలకు పోషకాహారం ముఖ్యం. దాంతో పాటు నిద్ర కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇతర అంశాలు కూడా చాలా ప్రభావం చూపిస్తాయి. అయితే ఆహారం తినడం అనేది పిల్లల్లో ఒక సవాలు అనే చెప్పాలి. పోషక ఆహారం ఆరోగ్యానికి మంచిది అయినప్పటికీ, వారు అసలు తినడానికి అంతగా ఇష్టం చూపరు. చిరుతిండ్లు ఎక్కువగా తింటారు. అయితే వాటి వల్ల వారికి సరైన పోషకాలు అందవు.

పిల్లల్లో ఆకలి, తినడంపై ఇష్టాన్ని, ఆసక్తి పెంచడానికి చాలా చిట్కాలు ఉన్నాయి. చిన్న చిన్న ట్రిక్కులు పిల్లల భోజన సమయాలను ఆస్వాదించడంలో సహాయపడతాయి.

**పిల్లలు పిక్కీ ఈటర్స్** : చాలా మంది పిల్లలు పిక్కీ ఈటర్స్ గా ఉంటారు. అంటే వారికి కొన్ని పదార్థాలనే బాగా ఇష్టపడతారు. వాటిని మాత్రమే ఎక్కువగా తింటారు. వేరే పదార్థాలను తినడానికి అంతగా ఇష్టం చూపరు. అలాంటి వారిని పిక్కీ ఈటర్స్ అంటారు. చాలా మంది పిల్లలు పిక్కీ ఈటర్స్ గానే ఉంటారు. ఇది కేవలం ఆహార రుచి మాత్రమే కాకుండా ఇతర కారణాల వల్ల కావచ్చు.

భోజనం కోసం కూర్చోవడంలో మీ పిల్లల ఆసక్తిని పెంచడానికి అనేక మార్గాలు ఉన్నాయి. చిన్న చిన్న మానసిక ట్వీక్‌లు మీ పిల్లల భోజన సమయాలను ఆస్వాదించడంలో సహాయపడతాయి.

1. **సమయం:** సూర్యుడు ప్రతిరోజూ వేర్వేరు సమయాల్లో ఉదయించినట్లయితే - అది సమస్యగా ఉంటుంది కదా? భోజన సమయాల విషయంలోనూ అదే మార్గం పాటించాల్సి ఉంటుంది. భోజన సమయాలలో స్థిరత్వం పిల్లలకి భద్రతా భావాన్ని ఇస్తుంది. ప్రకృతికి ఒక లయ ఉన్నట్లే, పిల్లల రోజు కూడా అంతే. భోజనం అందించే సమయం మరియు ప్రదేశంలో తరచుగా మార్పులు పిల్లలలో కొంత బాధను కలిగిస్తాయి.

2. **వాతావరణం:** పిల్లల కోసం చక్కటి భోజన అనుభవాన్ని సృష్టించండి. చేతులు కడుక్కోవడం, శుభ్రమైన టేబుల్ మరియు కుర్చీ, చక్కని మరియు శుభ్రమైన వంటకం, చెంచా, చేతులు తుడుచుకోవడానికి శుభ్రమైన రుమాలు మరియు ప్రశాంతమైన, నిశ్శబ్ద పరిసరాలను ఎంచుకోండి. ఇది పిల్లల ఆకలిని మరింత ప్రేరేపిస్తుంది.

3. **చూపించు:** స్వరూపం వాతావరణంతో ముడి పడి ఉంటుంది. ఆకర్షణీయంగా అందించబడిన ఆహారం-చక్కగా అమర్చబడి, కంపార్ట్‌మెంట్‌లుగా విభజించబడి మరియు రంగురంగులలో పిల్లల భావాలను చక్కిలిగింతలు పెడుతుంది. పిల్లల ఇంద్రియాలు చాలా అభివృద్ధి చెంది ఉంటాయి. వాటిని బాగా నిమగ్నం చేయడం విజయానికి నిజమైన వంటకం.

4. **ఆకృతి:** మనం కరకరలాడే దోసెలను ఇష్టపడవచ్చు కానీ మెత్తని చపాతీలు, మెత్తని హమ్మస్ మరియు కరకరలాడే నట్స్. పిల్లలు కూడా ఇంద్రియ తినే వాళ్ళు మరియు వడ్డించే ఆహారాన్ని అంగీకరించడంలో ఆకృతి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

5. **శక్తి:** కుటుంబంతో కలిసి కూర్చోవడం, గాడ్జెట్‌లను పక్కన పెట్టడం, కలిసి ప్రార్థించడం మరియు సానుకూల సంభాషణలు చేయడం ద్వారా ఆహారం చుట్టూ ఉన్న వాతావరణాన్ని సానుకూల శక్తులతో నింపండి. ఇది భోజన సమయాలతో సానుకూల అనుబంధాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకం.

సంతోషకరమైన మరియు శాంతియుతమైన భోజనం ఒక బిడ్డ కోరుకునే ఏకైక లగ్జరీ. భోజన సమయాల్లో సరైన ఆలోచనను కలిగి ఉండటం ద్వారా దీనిని సృష్టించవచ్చు.

**పిల్లల్లో ఆకలి లేకపోవడానికి కారణాలు:**

1. నెమ్మదైన వృద్ధి: పెరుగుదలలో మార్పులు పిల్లలలో ఆకలి మందగించడానికి కారణమవుతాయి. మొదటి సంవత్సరంలో, పిల్లలు వేగంగా పెరుగుతారు. కానీ ఆ తర్వాత, పెరుగుదల మందగిస్తుంది. అలా వారు తక్కువ ఆహారం తింటారు. ఈ కాలంలో, ఆకలి క్షీణత ఖచ్చితంగా సాధారణం.

2. **అనారోగ్యం** : అనారోగ్యం వల్ల పిల్లల్లో ఆకలి సరిగా వేయదు. మీ బిడ్డ గొంతు నొప్పి, కడుపు ఫ్లూ, అతిసారం, తలనొప్పి, జ్వరం లేదా ఇతర లక్షణాలతో బాధపడుతుంటే, వారు సాధారణంగా చేసే దానికంటే తక్కువ తినవచ్చు.

3. **ఒత్తిడి** : ఒత్తిడి చిన్నపిల్లలపై ఆకలి లేకపోవడంతో సహా అనేక ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. మీ బిడ్డ తినడానికి ఆసక్తిని కోల్పోతున్నట్లు లేదా నిద్రించడానికి ఇబ్బంది పడుతున్నారని గుర్తిస్తే పరిష్కార మార్గాలను అన్వేషించాలి.

4. **మందులు** : పిల్లవాడు యాంటీ బయాటిక్స్ కోర్సులో ఉంటే, వారి ఆకలి ప్రభావితం కావచ్చు. అనేక ఇతర మందులు కూడా ఆకలిని ప్రభావితం చేయవచ్చు.

5. **రక్తహీనత** : పిల్లల ఆకలి క్షీణతకు రక్తహీనత మరొక కారణం. రక్త హీనత ఉన్న పిల్లలు నీరసంగా, అలసిపోయి, చిరాకుగా కనిపిస్తారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, రక్తహీనత మీ పిల్లల అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది.

6. **పేగు పురుగులు** : పేగు పురుగులు పిల్లల్లో ఆకలిని కలిగిస్తాయి. పురుగులు పిల్లల జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి, అక్కడ పరాన్నజీవులుగా జీవిస్తాయి. పేగు రక్తస్రావం, ఆకలి లేకపోవటం, విరేచనాలు మొదలైన వాటికి కారణమవుతాయి.

7. **మలబద్ధకం** : పిల్లల్లో మలవిసర్జన సక్రమంగా జరగకపోవడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. పిల్లల్లో ఆకలి లేకపోవడం మలబద్ధకానికి కారణం కావచ్చు. గట్టిగా మలం విసర్జిస్తే అది మలబద్ధకం కావొచ్చు.

# విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అవినీతిపై నిగ్గు తేల్చాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మూడు కోట్ల అవినీతిపై నిగ్గు తేల్చాలని జరిగిన అవినీతిపై సీఈఓ జనరల్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలపై సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి స్టే ఇవ్వడం అవినీతిపరులకు వైసీపీ ప్రభుత్వం కొమ్ము కాయడమేనని మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు యలమంచిలి ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు ఇరువురు శుక్రవారం ఉదయం పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై 2018 లో డిసిసిబి డైరెక్టర్ గనగళ్ళ వివేక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలుగుదేశం ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తూ 51 ఎంక్వయిరీ కి ఆదేశాలు ఇస్తూ డిప్యూటీ రిజిస్టర్ గోవిందరావు ను నియమించారని ఆయన డిసిసిబి లో విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన సమయంలో ఎన్నికల రావడం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం డిప్యూటీ రిజిస్టర్ నివేదికను దాఖలు చేశారని నాగ జగదీష్ అన్నారు. 2019 లో రాష్ట్ర సహకార శాఖను కొంతమంది ప్రశ్నించడంతో నివేదన సహకార శాఖ రిజిస్టర్ బయటికి తీసి క్రిమినల్ సివిల్ చర్యలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని నివేదికలో అంశాలు పరిశీలిస్తే ఉద్యోగుల జీతాల గ్రాట్యూటీ సెలవులు బత్యం ఇతర పద్దుల కింద కొంత మొత్తం చెల్లించవలసి ఉంటుందని ఉద్యోగులకు చెల్లించకుండా బ్యాంకులకు లాభాలు వచ్చినట్లు చూపించడం అన్యాయమని దుర్మార్గమైన చర్యని నాగ జగదీష్ మండిపడ్డారు. బ్యాంకులకు లాభాలు వచ్చినట్టు చూపించారని లాభాల్లో 30% ఆదాయపన్ను శాఖకు చెల్లించడం వల్ల బ్యాంకుకు మూడు కోట్ల నష్టం వాటిల్లినట్లు విచారణలో నిర్ధారించారని సీఈఓ గా పనిచేసిన పాపారావు హయాంలో 1.6 కోట్లు వీరబాబు హయాంలో 90 లక్షలు ప్రస్తుతం సీఈవో వర్మ హయాంలో 52 లక్షలు నష్టం చేకూర్చినట్టు తేల్చడం దొంగలు దొంగలు కలిపి ఊర్లో పంచుకున్నట్లుగా ఉందని ఈ మొత్తం వ్యవహారానికి అప్పటి బ్యాంకు పాలకవర్గం ముగ్గురు సీఈవోలు బాధ్యతంటూ విచారణ అధికారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని నాగ జగదీష్ ,నాగేశ్వరరావు అన్నారు. సదరు విచారణ నివేదిక కలెక్టర్ కు చేరడం తక్షణం సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎండి మిల్టన్ కలెక్టర్ ఏ. మల్లికార్జున్ ఆదేశించారని, ఇప్పటికీ ఎక్కడి వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు విచారణలో ఎటువంటి పురోగతి లేదని పారదర్శకంగా సిబిఐ విచారణ చేసినట్లయితే నిజా నిజాలు బయటపడతాయని మూడు కోట్లతో పాటు ఇతర లావాదేవీలు కూడా బయటకు వస్తాయని వైసీపీ ప్రభుత్వాన్ని నాగ జగదీష్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బొడ్డేడ మురళి సురే సతీష్ దొడ్డి జగదీశ్వరరావు బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ కళాభారతిలో మిస్టర్ విజయనగరం పోటీలు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ మిస్టర్ విజయనగరం 2022 పేరుతో సెప్టెంబర్ 27 న విజయ నగరం గురజాడ కళా భారతి లో సాయంత్రం 5గంటల నుండి ప్రారంభిస్తామని విజయనగరం జిల్లా బాడి బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శంకరరావు. జిల్లా కార్యదర్శి కోరాడ శ్రీనివాస రావులు ప్రెస్ మీట్ లో తెలియ జేశారు. విజయనగరం బాడి ఫిట్నెస్ జిమ్ లో జరిగిన ప్రెస్స్ మీట్ లో వాళ్ళు మాట్లాడుతూ మిస్టర్ విజయనగరం 22 లో 8 కేటగిరీ లు ఉంటాయని. ప్రతి కేటగిరీ కి మొదటి.. రెండు ప్రైజ్ లు..కి కేష్ అవా ర్డ్ తో పాటూ..6 ప్రైజ్ లు ఇస్తామని తెలిపారు.. అలాగే పాల్గున్నప్రతి ఒక్కరికీ టీ షర్ట్ లు స్తామని.. బోజన వసతు లు కల్పిస్తాం అని అన్నారు... పార్వతి పురం మన్యం.. విజయనగరం జిల్లాలు కలిపి బాడి బిల్డర్స్ పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ ప్రెస్స్ మీట్ లోజిల్లా కమిటి నాయకుల. డి. సన్నిబాబు.. బైక్. రమేష్.. డి. శ్రీను.. నమ్మి ప్రసాద్ పాల్గొన్నారు.

# వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవార్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రావణమాసం నాల్గవ శుక్రవారం తో పాటు కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆలయాలలో అమ్మవార్లు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు అలంకరణలను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఆలయాలకు తరలివచ్చి అమ్మవార్లకు పూజలు సమర్పించారు. స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దుర్గాదేవిని ఆలయం నిర్వాహకులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణావతారంలో దర్శనమిచ్చేలా అమ్మవారిని అలంకరించారు. కృష్ణావతారంలో అమ్మవారు నీ తలకించేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ వ్యవస్థాపకుడు పివి రమణ ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, పొలిమేర శ్రీను ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ నిర్వహకులు పేద పండితులు రేజేటి సీతారామచార్యులు నేతృత్వంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు నీ పసుపు కొమ్ములతోఅందంగా అలంకరించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు బిల్లపాటి కృష్ణకుమార్ ,కొరుపోలు జగదీశ్వరరావు పాలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారిని గాజులతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేడ సన్యాసినాయుడు, బుద్ధ రమణ జి, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పెంటకోట ఉమామహేశ్వరరావు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మునగపాక మండలం చూచుకొండ గ్రామంలో గల వేణుగోపాల స్వామిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులుఎంపీ సత్యవతిని సాదరంగా ఆహ్వానించి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎంపి చేతుల మీదుగా అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గణపర్తి గ్రామ సర్పంచ్ చదరం గణేష్ నాయుడు ,చూచుకొండ గ్రామ సర్పంచ్ సూరి అప్పారావు చూచుకొండ ఎంపీటీసీ కిరణ్ గ్రామస్తులు, మహిళలు , తదితరులు పాల్గొన్నారు

# విజయ దుర్గాదేవి ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు, హనుమంతువాక , విజయదుర్గ కాలనీలో వెలిసిన విజయ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం నాలుగువ వారం సందర్భంగా శాకాంబరి అమ్మవారి అవతారం గా అమ్మవారికి వివిధ రకాల కాయగూరలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది వలే ఈ సంవత్సరం కూడా ఉదయం నుంచి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మావుడూరు సంపత్ కుమార్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు . అమ్మవారిని దర్శించుకునేందుకు కొండవాలు ప్రాంతాలు నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఆలయ అధ్యక్షులు ఎస్. ఎస్. ఎన్ రాజు , సెక్రటరీ వి. నాగభూషణ రావు , వైస్ ప్రెసిడెంట్ డి.వి. ఎల్ ఎన్. స్వామి పర్యవేక్షించారు.

# భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇక్కడిభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం పండగను ఉత్సాహంగా ఉల్లాసంగా, సంతోషంగా సందడిగా చేశారు. పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై శ్రీకృష్ణుని ప్రతిమను ఏర్పాటు చేసి చిన్నారులు, ఉపాధ్యాయులు పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చిన్నారులు చూడముచ్చట గొలిపారు. "ముద్దులాడే యశోద" గేయానికి ప్రదర్శించిన చిన్నారుల నృత్యం అలరించి ఆకట్టుకుంది. వేదిక ఆవరణలో ముద్రించిన చిలిపి కృష్ణుని బుడి బుడి అడుగుల పాదముద్రలు జన్మాష్టమి వేడుకలకు జీవం పోసాయి. ఉట్టినికొట్టే సన్నివేశం ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది.

# అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏ పి యు డబ్ల్యు జే) నూతన కార్యవర్గం







**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపియుడబ్ల్యుజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఎన్నిక శుక్రవారం జరిగింది.స్థానిక వివేకానంద హాల్లో ఏ పి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు, ఆధ్వర్యంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ మాజీ కార్యదర్శి,సీనియర్ పాత్రికేయులు మళ్ళ భాస్కర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమ్మేళనం తో సీనియర్ పాత్రికేయులు సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.అనకాపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట సీతారాం, సీనియర్ పాత్రికేయులు ఆడారి దేవకి,మద్దాల కృష్ణా రావు, గంటా గోవింద, వెలగా రమణ , పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఆళ్ల వెంకట అప్పారావు, కందికొండ బానోజీ రావు,వి. డి.వి కొండల రావు, కంద్రెగుల మోహన్ లు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.

అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సాక్షి టివి రిపోర్టర్ కోయిలాడ చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శిగా జిల్లావాణి దిన పత్రిక రిపోర్టర్ కూర్మదాసు నటరాజ్, కార్యదర్శులుగా 10టివి రిపోర్టర్ బొట్టా శ్రీను, టివి5 రిపోర్టర్ ఎస్.ప్రసాద్, ఉపాధ్యక్షులు గా ఆంధ్ర ప్రభ రిపోర్టర్ ఎన్. ఎస్.ఎన్ మూర్తి, జనసేన రిపోర్టర్ మోళ్లేటి గంగాధర్, సం యుక్త కార్యదర్శులుగా విజన్ రిపోర్టర్ యల్లపు వెంకట రమణాజీ,లీడర్ దినపత్రిక పావాడ సన్యాసి రావు కార్య నిర్వాహక కార్యదర్శిగా టాప్ తెలుగు రిపోర్టర్ బి. నూకేష్, కోశాధికారిగా మహా టివి రిపోర్టర్ సిహెచ్ సర్వారావు (అవ్వ), పిఆర్వో గా గ్రేటర్ న్యూస్ రిపోర్టర్ నగిరెడ్డి శివాజీ, కార్యవర్గ సభ్యులుగా బి గణేష్, కర్రి గంగాధర్, కోన గంగరాజు, డి.రామచంద్రరావు, సేనాపతి నారాయణమూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 60 మంది విలేకరులు సమావేశంలో పాల్గొని పాత్రికేయ సమస్యలపై చర్చించారు. కొత్త పాలకవర్గం అందర్నీ కలుపుకొని భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# కృష్ణాష్టమి పూజలలో ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ముడసర్లోవ శ్రీ కృష్ణుడి విగ్రహానికి పెదగదిలి బాలమురళి సంగం వద్ద ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొని పూజలు చేశారు . ఆయనతో పాటు 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, 9 వ వార్డు ఇంచార్జ్ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిమూరి గోవింద్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, పార్లమెంట్ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, 2 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, నియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలలో పాల్గొన్న నగర మేయర్ దంపతులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** శ్రీ కృష్ణ జన్మ దిన సందర్భంగా 12వ వార్డు లోగల పెదగదిలి శ్రీ బాల మురళి కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటేష్ కుమార్ దంపతులు పాల్గొని పూజలు జరిపారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు లోకోద్ధరణ కు ఒక్కొక్క యుగం లో ఒక్కొక్క అవతారమెత్తి ధర్మాన్ని రక్షించారని, ద్వాపరయుగంలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారమని, శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణ మాసం బహుళ అష్టమి నాడు రోహిణి నక్షత్రములో దేవకీ వసుదేవుల అష్ట గర్భములో సరసాల లో అర్ధరాత్రి జన్మించారని తెలిపారు. ఆయన చేసిన ప్రతి కార్యం లోక రక్షణ కే చేశారని మహాభారతాన్ని ధర్మం వైపు ముందుండి నడిపించే గెలిపించారని తెలిపారు. ఆయన లీలలు అమోఘమని, సకల జీవుల్నీ ప్రేమించానని తెలిపారు. అనంతరం నగరంలో పలు వివిధ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

# గొల్లలపాలెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం వెన్నలపాలెం పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను కృష్ణుడి ఆలయము వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సర్పంచ్ వెన్నెల అప్పారావు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో,మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, భరిణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, మాజీ పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు పైల సత్యనారాయణ(బొబ్బిలి), పైల రేగరావు, అయ్యబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై కక్షసాధింపు తగదు: అఖిలపక్ష నేతలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయుల హాజరును ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారానే నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం కక్షసాధింపేనని, ఇది జగన్ ప్రభుత్వానికి తగదని సీపీఐ అనకాపల్లి జోన్ సహాయకార్యదర్శి కోన.లక్ష్మణ, ,ఆమ్ఆద్మీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కొణతాల.హరినాథ్ బాబు,బి ఎస్ పి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సూది కొండ.మాణిక్యాలరావువిమర్శించారు

శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేఖరులసమావేశంలో వారు మాట్లాడుతూ పీఆర్సీ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందన్నారు. ఉపాధ్యాయులను 'పొమ్మనలేక పొగపెట్టినట్లు' సెల్ ఫోన్యాప్ డౌన్ లోడ్ చేసుకుని, ప్రతిరోజూ హాజరు నమోదు చేయాలని, ఉదయం 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఆ రోజు సెలవు నమోదవుతుందని ఆదేశాలివ్వడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.90 లక్షల మంది ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఒకే సమయంలో యాప్ ద్వారా హాజరు నమోదుకు ప్రయత్నిస్తే సాంకేతిక లోపాలు తలెత్తవా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల జీతాలను ముఖ ఆధారిత యాప్ తో ముడిపెట్టడమేంటి?, ఉపాధ్యాయులకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్లు ఇవ్వకుండాటీ డేటా సమకూర్చకుండా, గ్రామీణ ప్రాంతాల్లో సెల్ఫోన్ సిగ్నల్స్ గురించి పట్టించుకోకుండా ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలనడం తగదన్నారు. జగన్ ప్రభుత్వ వైఖరి ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తోందని, ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, ప్రైవేటు శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగా గోచరిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే 3, 4, 5, తరగతుల విలీనానికి సిద్ధపడిన ప్రభుత్వం ఇప్పుడు సాంకేతికత పేరుతో మరో సాకును తీసుకురావడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ ఆధీనంలోని విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను వేదిస్తున్న ట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న బయోమెట్రిక్ విధానాన్నే ఉపాధ్యాయులకూ అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఏపీ సర్కార్ ఇంకో వెయ్యి కోట్ల అప్పు.. నాలుగున్నర నెలల్లోనే ఇంత అప్పా?



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లెక్కకు మిక్కిలి అప్పులు తీసుకుంటోంది. భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నిర్వహించే సెక్యూరిటీల వేలం ద్వారా ఆగస్టు 18న జగన్ ప్రభుత్వం మరో రూ.1000 కోట్ల అప్పు తెచ్చిందని వార్తలు వచ్చాయి. మొత్తం 13 ఏళ్ల కాలపరిమితితో తిరిగి చెల్లించేలా రూ.500 కోట్లపై 7.74 శాతం వడ్డీ కాగా మరో 16 ఏళ్ల కాలపరిమితితో తీర్చేలా మరో రూ.500 కోట్ల అప్పుపై 7.72 శాతం వడ్డీ అని అంటున్నారు.

ఈ రూ.1000 కోట్ల మొత్తంతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు.. 5 నెలల్లో జగన్ ప్రభుత్వం తెచ్చిన అప్పులు రూ.44604 కోట్లకు చేరాయని సమాచారం. ఈ రూ.44604 కోట్లలో ఒక్క ఆర్బీఐ నుంచే రూ.34 వేల కోట్లు తెచ్చారని చెబుతున్నారు. ఇవి గాక నాబార్డు నుంచి రూ.40 కోట్లు కేంద్రం నుంచి రూ.1373 కోట్లు బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రూ.8300 కోట్లు జగన్ ప్రభుత్వం తీసుకుందని వార్తలు వచ్చాయి.

నిజానికి ఈ ఆర్థిక సంవత్సరంలో 9 నెలలకుగాను రూ.43803 కోట్ల అప్పు లు తెచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఏపీ సర్కార్కు అనుమతిచ్చింది. కానీ జగన్ ప్రభుత్వం దీన్ని కేవలం నాలుగున్నర నెలల్లోనే దాటేసిందని చెబుతున్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేయకుండా ఉంటే రూ.4203 కోట్ల అప్పు అదనంగా తెచ్చుకునే అవకాశం ఉందని అంటున్నారు. దీనికి అదనంగా పొలాల్లో వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడం ద్వారా రూ.2000 కోట్లు రుణం తెచ్చుకునే అవకాశాన్ని కూడా కేంద్రం కల్పించిందని చెబుతున్నారు.

ఈ రూ.4203 కోట్ల కోసమే జగన్ ప్రభుత్వం సీపీఎస్ రద్దు విషయంలో ముందుకు వెళ్లడం లేదని విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల వల్ల రైతులకు నష్టం జరుగుతుందని తెలంగాణతో సహా పలు రాష్ట్రాలు వాటిని అమర్చడానికి నిరాకరించాయి. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో కేంద్రం చెప్పినట్టే చేస్తోందని గుర్తు చేస్తున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ఒప్పుకుంటే రూ.2000 కోట్లు తెచ్చుకునే అవకాశం ఉందని అంటున్నారు.

కాగా జగన్ ప్రభుత్వం పరిమితికి మించి కేంద్రం ఇచ్చిన అనుమతికి మించి అప్పులు తేవడం మూడున్నరేళ్లుగా సాగుతూనే ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే తీసుకున్న అప్పులు దాచి.. ఏమార్చి కేంద్రం అనుమతి ఇచ్చినదాని కంటే ఎక్కువ తెస్తున్నారని అంటున్నారు.

బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి ఎన్సీడీల జారీ ద్వారా తెచ్చిన రూ.8300 కోట్ల అప్పును ద్రవ్య జవాబుదారీ-బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ఆర్బీఎం)చట్టం ప్రకారం కేం ద్రం అనుమతించిన అప్పులపరిమితిలో జగన్ ప్రభుత్వం చూపడం లేదని అంటున్నారు. తద్వారా ఇంకా రూ.8300 కోట్ల మేర దొంగ అప్పులు తెచ్చుకునే అవకాశం సృష్టించుకుందని విమర్శిస్తున్నారు.

# అమెరికా వెళ్లాలంటే 500 రోజులు ఆగాలి..: ఎందుకంటే..?




జీవితంలో ఒక్కసారైనా అమెరికాను చూడాలనుకుంటారు కొందరు. తమ బంధువులో.. కుమారులో అమెరికాలో ఉంటే సరదాగా కాసేపు ఆ దేశంలో గడపడానికి ఉత్సాహ పడుతారు. అయితే అమెరికా వెళ్లాలంటే ఎంతో ప్రయాసపడాలి. ముఖ్యంగా విజిటింగ్ వీసా ఉంటేనే అమెరికాలో అడుగుపెట్టే అవకాశం ఉంది. అయితే ఈ విజిటింగ్ వీసా కోసం ఇప్పుడు నిరీక్షణ తప్పడం లేదు. ఆ వీసాను ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే దాదాపు సంవత్సరం తరువాత ఇంటర్వ్యూ ఉంటుంది. అమెరికాకు చెందిన ట్రావెల్. స్టేట్. జీవోవీ వెబ్ సైట్ ప్రకారం న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో విజిటింగ్ వీసా కోసం సగటున 522 రోజులు నిరీక్షణ చేయాలని తెలిపింది.

మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం విజిటింగ్ వీసాల ఇంటర్వ్యూ కోసం యూఎస్ కాన్సులేట్ వద్ద 4 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. కెనడా ఎంబసీ వద్ద 20 లక్షల దరఖాస్తులు వేచిచూస్తున్నాయి.

ఇక ఐరోపాకు వెళ్లేందుకు అవసరమైన షెన్ జెన్ వీసా కోసం మరింత కాలం వెయిట్ చేయక తప్పడం లేదు. ఫ్రాన్స్ ఐస్ లాండ్ దేశాలకైతే వీసా అపాయింట్మెంట్ స్లాట్ లే లేవని మనీ కంట్రోల్ సంస్థ వెల్లడించింది. అయితే ఇక నుంచి వీసా కోసం వెయిట్ చేసే సమయాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది.

ప్రస్తుతం ముంబైలో విజిటింగ్ వీసా కోసం 517రోజులు స్టూడెంట్ వీసా కోసం 10 రోజులు వెయిట్ చేయాల్సి వస్తోంది. చెన్నైలో అయితే 557 రోజులు నాన్ ఇమిగ్రెంట్ వీసాల కోసం 175 రోజులు ఆగాల్సి వస్తోంది.

ఇక హైదరాబాద్ లో దరఖాస్తు చేసుకున్నవారు 518 రోజలు ఆగాల్సి వస్తోంది. యూఎస్ ఎంబసీ లేదా కాన్సులేట్ ఇంటర్వ్యూ అపాయింట్మెంట్ స్వీకరించడానికి వారానికోసారి మారవచ్చు. అయితే ఇవి కేవలం అంచనాలు మాత్రమేనని యూఎస్ స్టేట్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ తెలిపింది.

అమెరికా గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం వీసాలను రెట్టింపు చేసింది. ఉద్యోగులతో సహా స్టూడెంట్ వీసాలను గణనీయంగా పెరుగుతోందని అయితే తుది నిర్ణయం రాయబార కార్యాలయ దేనని వీఎఫ్ఎస్ గ్లోబల్ తెలిపింది. మరో వైపు వీసాల జాప్యంతో కెనడా వెళ్లాలను కునే విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇమ్మిగ్రేషన్ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం గతేడాది భారత్ కు చెందిన 41 శాతం స్టడీ పర్మిట్ దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్‌లకు అవగాహనా సదస్సు




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు స్థానిక భవాని ఫంక్షన్ హాల్ లో ట్రాఫిక్ డీఎస్పీ పి.మురళీ కృష్ణ రెడ్డి మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణల అధ్యక్షతన కాకినాడ పట్టణ ఆటో ఓనర్స్ & డ్రైవర్స్ యూనియన్ సభ్యులకు ట్రాఫిక్ చట్టాలు మరియు రహదారి భద్రతపై మెగా అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో సుమారు 200 మంది ఆటో డ్రైవర్ లు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీఎస్పీ మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లు సదస్సుకు హాజరైన ఆటో డ్రైవర్ లకు రోడ్డు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ చట్టాలు, నియమ నిబంధనలు, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడింగ్, ఫిట్నెస్ లేని వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలు, రాంగ్ పార్కింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, చట్ట పరమైన చర్యలు, ట్రాఫిక్ చలనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఆటో డ్రైవర్ లు అందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, తమ వ్యక్తిగత భద్రత మరియు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా వాహనాలను నడపాలని సూచించారు.

సైబర్ నేరాలగురించి చెప్పి సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చెయ్యాలని డీఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ సిటి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మూర్తి, సెక్రటరీ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో వివిధ కీలక అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా అధికారుల సమక్షంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహణజిల్లా స్థాయి, నియోజకవర్గాల స్థాయిలో గల పలు కీలక అభివృద్ధి అంశాలపై, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా సాగిన సమీక్షా సమావేశం వేశం - అంశాలవారీగా సమావేశంలో చర్చించిన, ప్రజా ప్రతినిధులు, అధికారులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి అదేసాను సారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా జిల్లా అభివృద్ధి ప్రగతిపై మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, కాలువలు, సచివాలయాలు, అభివృద్ధి భవనాలు, ఆరోగ్య విద్యా వ్యవస్థల అభివృద్ధి పై నాడు - నేడు కార్యక్రమం పురోగతి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు, గృహ నిర్మాణాలు పురోగతి, సాగు నీరు వసతి కల్పన, ప్రజా ఆరోగ్యం వంటి తదితర ప్రధాన అంశాలపై కూలంకుషంగా చర్చించారు.ఈ సమీక్ష ద్వారా మినిస్టర్ మరియు కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను జిల్లా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే లు తీసుకు వచ్చి వాటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. ఈ సమీక్షలో కురుపాం శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి ఎమ్మెల్సీ సభ్యులు పాలవలస విక్రాంత్ , స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు , పాలకొండ, ఎమ్మెల్యే శ్రీమతి విస్వాసరాయి కళావతి , జిల్లా వైస్ జెడ్పీ చైర్మన్ మెరిసేర్ల బాబూజీ నాయుడు లతో పాటుగా అధికారులు జిల్లా రేవిన్యూ అధికారి జే వెంకటరావు, పాలకొండ ఐటీడీఏ పీఓ బి నవ్యా, జిల్లా ఇతర ముఖ్య శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగులు మంజూరు చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గిరిజన ఉత్పాదకాలను నిలువ చేయుటకు గిడ్డంగులు మంజూరు చేయాలని స్వయం సహాయక సంఘాల సభ్యులు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జాహ్నవి కురుపాం మండలం దండుసురగుడలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీసాయి వన్ ధన్ విక్రయ కేంద్రం (వి.డి.వి.కె)ను సందర్శించారు. వి.డి.వి.కె సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వి.డి.వి.కె సభ్యులు మాట్లాడుతూ వి.డి.వి.కెలు లేని సమయంలో ఆటవీ ఫలసాయాలు మధ్యదళారులు, వ్యాపారస్తులకు అమ్మటం వలన తోకంలోను ధరలోను మోసపోయే వారమని ప్రస్తుతం వి.డి.వి.కె ద్వారా కొనుగోలు చేసి విలువ ఆధారిత చేయడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించి లాభాలు పొందుతున్నామన్నారు. కొండచీపుర్ల సాగుకు పెట్టుబడి కష్టంగా ఉందని, ముందుగా కొంత మొత్తం పెట్టుబడిగా మంజూరు చేయడం వలన ఇంకా ఎక్కువ పంట వేసి లాభాలు సంపాదించగమని వివరించారు. రవాణాకు వాహనం సమకూర్చడం, నిల్వ చేయుటకు గిడ్డంగులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఇతర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రమాణాలు పెరగాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమం పై ప్రాదాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారి సురేష్ కుమార్, డి.ఆర్.డి.ఏ పిడి వై. సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చాగంటి వారి ఇంటికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధీశులు



ఏకాదశీ ప్రయుక్త శ్రావణ సోమవారము పర్వదినును పురస్కరించుకొని, ఈరోజు కంచి కామకోటి పీఠాధీశ్వరులు, జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు పరివార సమేతముగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గృహమునకు విచ్చేశారు. శ్రీ స్వామి వారితో పాటు వివిధ ప్రదేశముల నుండి వేద శాస్త్ర సదస్సుకు విచ్చేసిన సుమారు 50 మంది ఘనాపాఠీలు కూడా చాగంటి వారి గృహమును విచ్చేసి, వారి సత్కారమును స్వీకరించారు.

శిష్యులందరితో కలిసి సపరివారంగా శ్రీ స్వామి వారు గోశాల నుండి శ్రీ చాగంటి వారి ఇంటికి పాదచారియై రాగా, చాగంటి వారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని మార్గం మధ్యంలోనే కలుసుకొని, నమస్కరించారు. శ్రీ స్వామి వారికి చాగంటి వారు తమ ఇంటి వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, శ్రీ స్వామి వారు చాగంటి వారి దంపతులచే పాదపూజను స్వీకరించారు. ప్రత్యేకమైన కదంబ పుష్పములు మాలతోను, పుష్ప కిరీటముతోను చాగంటి వారి దంపతులు శ్రీ స్వామి వారిని పూజించారు. చాగంటి వారి యొక్క పూజా సింహాసనమునకు శ్రీ స్వామి వారు హారతి ఇచ్చి, శ్రీ చాగంటి వారి దంపతులను ఆశీర్వదించారు.

తదనంతరం గొప్ప వేద శాస్త్ర పండితులైన అనేక మంది ఘనాపాఠీలతో ఈరోజు వేద శాస్త్ర సదస్సు చాగంటి వారి ఇంటిలోనే జరిగినది. వారు చాగంటి వారి ఇంట సుస్వరముగా ఘన పారాయణ చేయగా, చాగంటి వారు పండితులనందరినీ ఘనంగా సత్కరించారు.

# "స్వరాజ్- భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ" మెగా సీరియల్ ని తెలుగులో ప్రసారం చేయనున్న 'డీడీ సప్తగిరి' ఛానల్

**విజయవాడ, (పీఐబీ):** దేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో 'స్వాతంత్ర్య అమృత మహోత్సవం'లో భాగంగా సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఈ మేరకు స్వరాజ్య సముపార్జన దిశగా దేశం సాగించిన పయనాన్ని ప్రముఖంగా ప్రదర్శిస్తూ 'స్వరాజ్ - భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ' అనే మెగా సీరియల్ని దూరదర్శన్ నిర్మించింది. ఈ సీరియల్ ని తెలుగులో ఆగస్టు 20 నుంచి దూరదర్శన్ విజయవాడ కేంద్రం తమ ఛానల్ 'దూరదర్శన్ సప్తగిరి'లో ప్రసారం చేస్తుంది.

దూరదర్శన్ విజయవాడ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ. డి. రంగనాథం, డిప్యూటీ డైరెక్టర్ పాముల రత్నాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు వారు గురువారం విజయవాడలోని 'దూరదర్శన్ కేంద్రం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్య సముపార్జన కోసం మన పెద్దలు చేసిన త్యాగాలను కృతజ్ఞతతో స్మరించుకోవడమే ఈ సీరియల్ ప్రధానోద్దేశమని రంగనాథం ఈ సందర్భంగా చెప్పారు. మొత్తం 75 భాగాలుగా రూపొందించిన ఈ మెగా సీరియల్ ప్రాంతీయ భాష లో ఆగస్టు 20 నుంచి ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. అలాగే ఆదివారం రాత్రి 09:30 నుంచి 10:30 గంటలదాకాబీ బుధ, శుక్రవారాల్లో ఉదయం 11:00-12:00 గంటల మధ్య పునఃప్రసారం అవుతుందని వివరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధులతోపాటు నాటి పోరాటంలో భాగస్వాములైన అజ్ఞాత వీరుల త్యాగాలను ఈ సీరియల్ ప్రముఖంగా ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు.

ఈ సీరియల్ ఆంగ్లంలోనే కాకుండా తెలుగు సహా తమిళ, కన్నడ, మలయాళ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, ఒడియా, అస్సామీ తదితర ఎనిమిది ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయడం జరిగింది. ఇది ఆగస్టు 20 నుంచి ఆల్ ఇండియా రేడియోలో ప్రతి శనివారం ఉదయం 11:00 గంటలకు ప్రసారం అవ్వనుంది. గౌరవనీయ ప్రధానమంత్రి నిన్న న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ ఆడిటోరియంలో కేంద్ర మంత్రిమండలి సభ్యులు, దూరదర్శన్-ఐఐఎస్ అధికారులతో కలిసి ఈ సీరియల్ తొలి భాగాన్ని తిలకించారు. అంతకుముందు ఆగస్టు మొదటి వారంలో కేంద్ర గృహ వ్యవహారాల శాఖ మంత్రి అమిత్ షా ఈ సీరియల్ను ప్రారంభించగా, సమాచార-ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'స్వరాజ్- భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ' భారతదేశంలో వాస్కో-డగామా అడుగుపెట్టిన 15వ శతాబ్దం నుంచి భారత స్వాతంత్ర్య పోరాట అద్భుత చరిత్రను వివరించే 75 భాగాల మెగా సీరియల్. స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన అజ్ఞాత వీరుల జీవితాలు, త్యాగాలకు సంబంధించిన భారతీయ చరిత్రలోని అనేక అంశాలను ఈ సీరియల్ ప్రదర్శిస్తుంది. డాక్యుమెంట్-డ్రామా రూపంలో సమర్పిస్తున్న ఈ సీరియల్ నిర్మాణానికి ప్రముఖ చరిత్రకారుల బృందం లోతుగా శోధించింది. ప్రముఖ సినీ నటుడు మనోజ్ జోషి ఈ సీరియల్ వ్యాఖ్యాతగా (సూత్రధారి) అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారు. ఇది అత్యున్నత నాణ్యతతో నిర్మితమైన సీరియల్ మాత్రమేగాక కనువిందు చేసేదిగానూ ఉంటుందని ఈ బృందం హామీ ఇచ్చింది.

ఈ సీరియల్లో పొందుపరచిన ఛాయాచిత్రాలు, చలనచిత్రాలు, మౌఖిక చరిత్రలు, వ్యక్తిగత జ్ఞాపకాలు, ఆత్మకథలు, జీవిత చరిత్రలు, బహుభాషా ప్రాంతీయ సాహిత్యంపై చర్చ వంటివి దీనికిముందు పెద్దగా శోధించిన దాఖలాలు లేవు. ఫలితంగా వీటిలో అనేక అంశాల గురించి ప్రజలకు ఇప్పటివరకు తెలియలేదరు. అటువంటి అంశాలు, చిహ్నాలు, ఈవెంట్లు, సంస్థల గురించి దృశ్య-శ్రవణ రూపంలో 'స్వరాజ్యం కోసం శోధన' పేరిట సమగ్ర చట్రం కింద సమీకృతం చేసి అత్యుత్తమ నాణ్యతతో కూడిన 75 భాగాల సీరియల్ రూపంలో ప్రజల వద్దకు తీసుకురావడం జరిగింది. భారతదేశంలో 'స్వరాజ్యం'పై శోధన, నిర్ధారణను బుల్లితెరపై చారిత్రక వివరణతో ప్రదర్శించేలా ఈ కథనం రూపొందించడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ ప్రేక్షకులు భారతదేశ స్ఫూర్తిని సరికొత్త, వినూత్న దృక్పథంతో అర్థం చేసుకునే విధంగా ఇది తోడ్పడుతుంది. అదే సమయంలో స్మరించదగిన త్యాగాలు చేసినా గుర్తింపు దక్కని అనేకమందికి స్వాతంత్ర్య యోధులకు ఇది గుర్తింపును తెచ్చిపెడుతుంది. 'స్వరాజ్' దూరదర్శన్కు ఒక ఐతిహాసిక సీరియల్ కాగలదు. ఇది భారతదేశ ఘనమైన చరిత్రను ప్రజలకు తెలియపరచడం ద్వారా ముఖ్యంగా యువతలో స్ఫూర్తిని పెంచి తద్వారా స్వాంతత్ర్య సంగ్రామ స్ఫూర్తిని వారిలో పెంపొందించనుంది.

దూరదర్శన్ తన ప్రాంతీయ ఛానెళ్లను పునరుద్ధరణకు యోచిస్తోంది. ఈ మేరకు వర్తమాన అంశాలపై అర్థవంతమైన చర్చలతో కొత్త కార్యక్రమాలు, వార్తా చిత్రాలను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో విలేకరులకు దూరదర్శన్ అధికారులు మరిన్ని వివరాలు వెల్లడిస్తూ త్వరలో మరో నాలుగు సీరియళ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటిలో 'జై భారతి', 'కార్పొరేట్ సర్పంచ్', 'యే దిల్ మాంగే మోర్' ఉన్నాయి. దేశభక్తి, మహిళా సాధికారతలపై సందేశాత్మకంగా ఉండే ఈ సీరియళ్లు దూరదర్శన్ జాతీయ చానెల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రధాన వేళల్లో ప్రసారమవుతాయి. ఈ మేరకు 2022 ఆగస్టు 15 నుంచి ఇవి ప్రారంభమయ్యాయి. వీటితోపాటు బప్పీలహరికి నివాళిగా మరో సీరియల్ 'సురోం కా ఏకలవ్య' రియాలిటీ మ్యూజిక్ షోగా అధిక వినోదాన్ని పంచుతుంది. ఇది 2022 ఆగస్టు 14న ప్రారంభం కాగా, ప్రధాన వేళలో రాత్రి 8 నుంచి 9 గంటలదాకా శని, ఆదివారాల్లో ప్రసారం చేయబడుతుంది. ఇక అంకుర సంస్థలపై దృష్టి సారించే కార్యక్రమం 'డీడీ న్యూస్, డీడీ నేషనల్' ఛానల్లోనూ ప్రసారం కాబోతోంది. ఇందులో భాగంగా 'స్టార్టప్ ఛాంపియన్స్ 2.0' కింద జాతీయ అవార్డులు సాధించిన 46 అంకుర సంస్థల ప్రయాణం, విజయాలను ప్రేక్షకుల ముందుకు తెస్తుంది. ఇది శనివారం రాత్రి 9 గంటలకు డీడీ న్యూస్లో, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు డీడీ నేషనల్లో ప్రసారమవుతుంది.

ఈ విలేకరుల సమావేశంలో పీఐబీ మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ హెన్రీ రాజ్, ఆల్ ఇండియా రేడియో అసిస్టెంట్ డైరెక్టర్ డా. గుత్తికొండ కొండలరావు, దూరదర్శన్ హెడ్ ఆఫ్ ప్రోగ్రామ్స్ డా. వసుమతి రాజన్, ఆల్ ఇండియా రేడియో హెడ్ ఆఫ్ ప్రోగ్రామ్స్ బి. వేంకటేశ్వర్లు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలలో వైకాపా నేత ఆళ్ల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రావణమాసం నాల్గవ శుక్రవరము సందర్భంగా పట్టణంలోని, గవరపాలెం, శ్రీ సంతోషిమాత దేవస్థాన నిర్వాహకుల ఆహ్వానం మేరకు వైకాపా పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పొలమరశెట్టి సన్యాసి నాయుడు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాధములు సేకరించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వీరికి స్వాధరంగా ఆహ్వానం పలికే పూజలు చేయించారు. అనంతరం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భముగా దాడి వీరునాయుడు స్వామి ఆహ్వానం మేరకు కొండ కొప్పాక అనంత పద్మనాభ స్వామి దేవాలయం లో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన నిర్వాహకులు దాడి వాసు, దాడి వీరునాయుడు, విల్లూరి ప్రసాద్, పెతకం శెట్టి గోపి, కొణతాల గోవింద్, బాలమణ "కంట వెంకట్రావ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రేషన్ నిబంధనలలో మార్పులు



మీకు రేషన్‌కార్డు ఉంటే ఈ విషయం కచ్చితంగా తెలుసుకోండి. త్వరలో ప్రజాపంపిణీ శాఖ రేషన్ కార్డు నిబంధనలను మారుస్తోంది. అర్హుల నిబంధనలలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. కొత్త ప్రమాణాల ముసాయిదా దాదాపుగా సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో పలు దఫాలుగా సమావేశాలు కూడా నిర్వహించినట్లు సమాచారం. అయితే కొత్త నిబంధనలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఆహార, ప్రజా పంపిణీ శాఖ ప్రకారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాన్ని పొందుతున్నారు. వీరిలో ఆర్థికంగా నిలదొక్కుకున్న వారు చాలా మంది ఉన్నారు. వీరిని దృష్టిలో ఉంచుకుని ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ రేషన్ నిబంధనల్లో మార్పులు చేయడానికి సిద్ధమైంది. వాస్తవానికి కొత్త నిబంధనలు పూర్తిగా పారదర్శకంగా ఉంటాయి. తద్వారా ఎటువంటి గందరగోళం ఉండదు.

కొత్త చట్టాల కోసం గత కొన్ని నెలలుగా రాష్ట్రాలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆహార, ప్రజా పంపిణీ శాఖ చెబుతోంది. రాష్ట్రాలు ఇచ్చే సూచనలను పరిగణలోనికి తీసుకొని కొత్త చట్టాలని సిద్ధం చేస్తున్నట్లు చెబుతోంది. ఇవి త్వరలోనే అమలులోకి రానున్నాయి. కొత్త చట్టాల అమలు తర్వాత అర్హులైన వ్యక్తులు మాత్రమే ప్రయోజనం పొందుతారు. అనర్హులు ప్రయోజనం పొందలేరు. అవసరార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేస్తున్నారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ప్రకారం ఇప్పటి వరకు 'వన్ నేషన్, వన్ రేషన్ కార్డ్ పథకం' డిసెంబర్ 2020 వరకు 32 రాష్ట్రాలు, యుటిలలో అమలు అవుతుంది. దాదాపు 69 కోట్ల మంది లబ్ధిదారులు ఎన్ఎఫ్ఎస్ఏ పరిధిలోకి వచ్చే జనాభాలో 86 శాతం మంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రతి నెలా దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు ఒక చోటి నుంచి మరో చోటికి వెళ్లడం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం లోని గ్రామాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామం లోనూ, ప్రతి ఇంటిలోనూ చిన్నారులకు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలు వేసి తల్లితండ్రులు మురిసి పోయారు. మండలంలోని పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారుల సందడి కోలాహలంగా మారింది. మండలం లోని అన్ని గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలకు మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విక్రయించే వ్యాపారులు మునుపెన్నడు లేని రీతిలో అత్యధిక స్థాయిలో సదరు ఆభరణాలు విక్రయించారు..


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్**
ఈ క్రింది టెండర్లు వెబ్‌సైట్: www.ireps.gov.in నందు అప్‌లోడ్ చేయబడినవి.
1. టెండరు నెం.: 30225401, తేదీ. 12.08.2022 పని పేరు: హై ఎవైలె బిలిటి సింగిల్ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటరు (HASSDAC) డ్యుయల్ సెన్సార్ తోపాటు పూర్తిగా RDSO స్పెసిఫికేషన్ నెం. RDSO SPN/177/2012 VER.3 లేదా తాజా ప్రకారం సప్లయి మరియు కమీషనింగ్ చేయుట. తయారీ: GG ట్రానిక్స్ లేదా అటువంటిది. పరిమాణం: 17 సెట్లు (RDSO వారిచే తనిఖీ).
2. టెండరు నెం.: 30225432, తేదీ. 12.08.2022 పని పేరు: సప్లయి, ఎరక్షన్ టెస్టింగ్ & కమీషనింగ్ RTU SSP వద్ద RDSO స్పెసిఫికేషన్ నెం. TI/RCC/SCADA/0130 (04/2014) లేదా తాజా ప్రకారంతోపాటు ప్రస్తుతమున్న RTUలు కూల్చివేయుట, మోడిఫికేషన్/అప్‌గ్రేడేషన్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ ప్రస్తుతమున్న స్టాండర్డ్ SCADA సాఫ్ట్‌వేర్ RCC ఎక్విప్‌మెంట్ వద్ద కాన్ఫిగరేషన్/ఇంటిగ్రేషన్/హుకింగ్ కొరకు అదనపు RTUలు సెక్షన్‌కు అనుకుని మాస్టర్ స్టేషన్‌తో RDSO స్పెసిఫికేషన్ నెం. TI/RCC/SCADA/0130 REV.2 ప్రకారం సవరణతోటి మరియు ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ కొరకు స్పెరు కార్డులు సప్లయి పరిమాణం: 01 నెంబరు (RITES వారిచే తనిఖీ)
(వ.నెం. 01 కొరకు) 60 దినములు & (వ.నెం. 02 కొరకు) 90 దినములు లోగా మెటీరియల్ సప్లయి చేయాలి.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (రెండు టెండర్లు కొరకు) 05.09.2022న 1500 గంటలు
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-394/N/22-23


# కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సుందరయ్య భవనంలో 19 తేదీన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి లేబర్ కోసం వ్యతిరేకిస్తూ వివిధ కార్మిక సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎ ఐ సి సి టి యు జిల్లా నాయకులు సంఘం , అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు గొర్ల వెంకటరమణ వి ఇందిర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్ని 44 చట్టాలలో 29 చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి తెచ్చింది ఈ కోడ్స్ ని ఆమోదించడం కోసం ఈనెల 25 26 తేదీల్లో ప్రభుత్వాలను భాగస్వాములు చేయాలని లక్ష్యముతో తిరుపతిలో సమావేశం ఏర్పాటు చేసింది ఈ కార్మిక కోడ్ వల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుద్ది కావున ప్రభుత్వాలు ఈ సమావేశాన్నికి దూరంగా ఉండాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న అని అన్నారు .ఈ కార్మిక కోడులును నిరసిస్తూ ఈనెల 22వ తేదీన పార్వతీపురం మన్యం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి కలెక్టర్ కి వినతి పత్రం ఇస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కె అవినాష్ పి సన్యాసిరావు శ్రీదేవి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాగించిన గత 3ఏళ్ల ప్రజారంజక పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరించి 19 వార్డు పట్టణ ప్రజానీకంను మళ్లీ సీఎం గా వైయస్ జగన్ గారిని గెలిపించాలని అని కోరుతూ ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం అర్బన్: పార్వతిపురం పురపాలక సంఘం, చర్చి వీది 10వ సచివాలయం, 19వ, 20 వార్డుల పరిధిలో గల యర్రా కృష్ణమూర్తి కాలనీ, అగ్రహారం కాలనీలలో ఈరోజు సాయంత్రం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఇంటికి వెళ్లి వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి జగన్ గారి వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో చేసిన సహాయాన్ని మరొకసారి తెలియ చేస్తూ, అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి విషయం తెలుసుకుని వివరాలు నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరేస్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, స్థానిక కౌన్సిలర్ తెలుగు బోదయ్య, నాయకులు చందక సూర్యప్రకాష్, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కృష్ణుని (జన్మదినం) శ్రీకృష్ణాష్టమి వేడుకలుపురస్కరించుకొని మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ఉదయం తమ క్లాస్ పిల్లలు, యశోదగా, కృష్ణుడుగా వేషాలు వేయించి హిందూ సంప్రదాయంలో తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటాడు. అందుకే కృష్ణుని జన్మదినం అంటే, మన ఇంట్లో మనిషి పుట్టినరోజు జరిగినంత ఘనంగా నిర్వహించుకుంటున్నాం అని పిల్లల తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ తెలిపారు.దీనిలో భాగంగా శ్రావణబహుళ అష్టమి రోజున, రోహిణి నక్షత్రంలో కృష్ణుడు జన్మించాడు. ఈ కృష్ణాష్టమి రోజు ఉదయాన్నే నిద్రలేచి స్నానం చేయాలి. గుమ్మానికి తోరణాలు, గడపకు పసుపుకుంకుమలు, పూజగదిలో ముగ్గులు వేసి పూజకు సిద్ధం కావాలి. ఆ బాలకృష్ణుని ఇంటికి ఆహ్వానిస్తూ, ఇంటి బయట నుంచి లోపలివరకు కృష్ణుని పాదాలను ముగ్గుతో వేయాలి.మరియు ఈ శ్రావణ మాసంలో అన్నీ విశేషాలే, అత్యంత భక్తి భావంతో, ఆధ్యాత్మిక మార్గంలో శ్రావణమాసాన్ని జరుపు కుంటారు ముఖ్యంగా ఈ మాసంలో శ్రావణ శుక్రవారాలు , వరలక్ష్మీ వ్రతంతో పాటు శ్రీ కృష్ణుని జన్మదినం శ్రీకృష్ణాష్టమి కూడా అదే విధంగా కృష్ణాష్టమి రోజు రాత్రి జరిగే ఉట్టి కార్యక్రమం లో బాలకృష్ణుని చిలిపి చేష్టలను తల్చుకుంటూ... పాలు, పెరుగు, వెన్న, అటుకులు, పళ్లులాంటి పదార్థాలు ఉంచిన ఈ ఉట్టిని కొడతారు. మరికొందరు హోలీ తరహాలో గులాల్ చల్లుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తారు. ఇంకొందరు చిన్న బాలకృష్ణుని ప్రతిమను మనసారా అలంకరించిచి, ఊయలలో ఉంచి రాత్రంతా ఆయన కోసం కీర్తనలు, భజనలు పాడుతూ ఉంటారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు,




బోధన బోధనేతర సిబ్బంది,స్కూల్ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ఇచ్చిన బండారు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ గ్రామం లో శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటలకు సంత బయలు వద్ద ఉన్న తేలు చలపతిరావు పూజా సామాగ్రి షాపుతోపాటు మరికొన్ని షాపులు పూర్తిగా కాలిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు చలపతిరావుని ఓదార్చి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు వీరితోపాటు పరవాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అట్ట సన్యాసి అప్పారావు , రొంగలి గోపాలకృష్ణ, మేడిశెట్టి బాలాజీ నాయుడు, మరియు పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కళలను ఆదరించాలి కళాకారులను గౌరవించాలి: సన్ మూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కళాకారులను గౌరవించడం ద్వారా సమాజంలో సంతోషం వెల్లివిరుస్తుంది అని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పౌర గ్రంథాలయంలో స్వర మాలిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన సన్ మూర్తి మాట్లాడుతూ కళలకు నెలవై ఉన్న విశాఖలో కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు జి ఆంజనేయరెడ్డి నిర్వహణలో గాయనీ గాయకులు గీతాలు ఆలపించి ప్రేక్షకులను మైమరపించారు. ఈ సంగీత విభావరిలో చైతన్య చిత్రంలోని ఓహో లైలా ఓ చారుశీలా కోపమేల.... అభిలాష చిత్రంలో ఉరకలై గోదావరి.... మంచిరోజులు వచ్చాయి నేలతో నీడ అన్నది.. అంటూ అనేక సినీ గీతాలు ఆలపించారు.

మహమ్మద్ ఖాన్, వి. ఎన్ మూర్తి, నాగు, జోసఫ్, రాజు, వివి. చారి, రాము, రాజు, బాబ్జి భాగ్యలక్ష్మి, మీరేజ్, రాజేశ్వరి, నీలిమ, సాత్విక తదితర గాయనీ గాయకులు గీతాలతో అలరించారు.

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన గోవర్ధన్ రెడ్డి

## సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు



గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వైసీపీ నేత గుదిబండ గోవర్ధన్ రెడ్డి శుక్రవారం అధికార పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి విపక్ష టీడీపీలో చేరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు... గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ సర్కారుపై ఆరోపణలు గుప్పించారు. జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదన్న భావనలో ప్రజలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఓ స్పష్టమైన లక్ష్యంతోనే తాను టీడీపీలో చేరుతున్నానని ఆయన పేర్కొన్నారు. దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి సోదరుడి కుమారుడే గోవర్ధన్ రెడ్డి. పదేళ్లపాటు వైసీపీలో కొనసాగిన ఆయన తాజాగా టీడీపీలో చేరడం గమనార్హం. గోవర్ధన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు... జగన్ సర్కారు తీరుపై విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఆ పార్టీ నేతలే తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే గోవర్ధన్ రెడ్డి ఆ పార్టీని వీడటమేనన్నారు. మనసున్న కార్యకర్తలు వైసీపీలో కొనసాగేందుకు ఇష్టపడటం లేదని కూడా చంద్రబాబు అన్నారు. వైసీపీ అరాచకాలను అడ్డుకునేందుకు ప్రజలందరూ టీడీపీ తో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# 11 రకాల అనారోగ్య సమస్యలకు తులసి ఆకులను ఇలా ఉపయోగించండి..!

భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తులసిని ఔషధ, పూజ మొక్కగా ఉపయోగిస్తున్నారు. తులసి ఆకులతో అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం తులసిలో అనేక అద్భుతమైన ఔషధగుణాలు ఉంటాయి. అయితే ఏయే అనారోగ్యాలకు తులసి ఆకులను ఎలా వాడాలి ? అన్న విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

1. చాలా మందిని అధిక కఫం సమస్య వేధిస్తుంటుంది. గొంతులో కఫం బాగా ఉండడం వల్ల సరిగ్గా మాట్లాడలేకపోతుంటారు. ఎక్కువ సేపు మాట్లిడితే దగ్గు వస్తుంది. కానీ తులసి ఆకులతో ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను రోజూ ఉదయాన్నే పరగడుపునే నాలుగు తులసి ఆకులను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి మింగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే శరీరంలో ఉన్న కఫం దెబ్బకు పోతుంది. ఊపిరితిత్తుల్లోని కఫం కూడా బయటకు వచ్చేస్తుంది.

2. జీర్ణాశయం, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములను నాశనం చేసే శక్తి తులసి ఆకులకు



ఉంటుంది. కనుక రోజూ ఉదయాన్నే పరగడుపునే నాలుగు తులసి ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగితే.. జీర్ణవ్యవస్థలో ఉండే క్రిములన్నీ నాశనం అవుతాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

3. తులసి ఆకులను పరగడుపునే తినడం వల్ల రక్తం బాగా తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే నాలుగైదు తులసి ఆకులను తీసుకుని మెత్తగా దంచి పేస్ట్‌లా చేయాలి. దాన్ని ఒక గుళిక (మాత్ర)గా తయారు చేసుకుని రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు ఒక మాత్ర చొప్పున వేసుకోవాలి. దీంతో జీర్ణ సమస్యలు ఉండవు. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం తగ్గుతాయి. అలాగే ఆకలి కూడా పెరుగుతుంది.

4. తులసి ఆకులను సేకరించి బాగా కడిగి శుభ్రం చేయాలి. అనంతరం వాటిని నీడలో ఎండబెట్టి పొడి చేయాలి. ఆ పొడిని కొద్దిగా తీసుకుని అందులో నీళ్లు కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీంతో రోజూ దంతాలను తోముకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే దంతాలపై ఉండే గార, పసుపు దనం పోతాయి. దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. అలాగే చిగుళ్ల నుంచి కారే రక్తస్రావం తగ్గుతుంది. చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. నోట్లో సూక్ష్మ క్రిములు చనిపోతాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. నోరు, దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

5. దగ్గు, జలుబు, జ్వరం ఉన్నప్పుడు ఒక టీస్పూన్ తులసి ఆకుల రసంలో అంతే మోతాదులో తేనె కలిపి రోజుకు మూడు పూటలా తీసుకోవాలి. దీంతో ఆయా సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

6. నాలుగైదు తులసి ఆకులు, నాలుగైదు పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిని రోజుకు రెండు సార్లు.. ఉదయం, సాయంత్రం.. ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. దీని వల్ల జ్వరం తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత వెంటనే అదుపులోకి వస్తుంది.

7. తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిని రోజుకు మూడు సార్లు.. పూటకు ఒక కప్పు చొప్పున తాగుతుండాలి. దీంతో గొంతు నొప్పి, దగ్గు తగ్గుతాయి.

8. ఉదయాన్నే ఒక టీస్పూన్ తేనె, అంతే మోతాదులో తులసి ఆకుల రసం కలిపి సేవిస్తుంటే.. గొంతు బొంగురు తగ్గుతుంది. మృదువైన కంఠ స్వరం వస్తుంది.

9. తులసి ఆకుల రసం, ఉల్లిపాయ రసం, అల్లం రసం, తేనెలను కలిపి ఈ మిశ్రమాన్ని ఆరు టీస్పూన్‌ల మోతాదులో రోజుకు రెండు సార్లు.. ఉదయం, సాయంత్రం.. తాగాలి. దీని వల్ల విరేచనాలు తగ్గుతాయి.

10, రాత్రి పూట ఒక గ్లాస్ పలుచని మజ్జిగలో కాస్త తులసి ఆకుల రసం వేసి బాగా కలిపి తీసుకోవాలి. రోజూ ఇలా చేస్తే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

11. రాత్రి పూట ఒక టీస్పూన్ తులసి ఆకుల రసంతోపాటు అంతే మోతాదులో చక్కెర లేదా తేనెను కలిపి తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

# జిజిఎంపి వినతులు పరిష్కరించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వంలో అందిన వినతులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జిల్లాలో పెద్ద ఎత్తున జరుగుతోందని అందులో ప్రజలు తమ సమస్యలు, గ్రామ సమస్యలపై వినతులు సమర్పిస్తున్నారని వాటి పరిష్కారానికి ప్రాదాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులు జాప్యం కారాదని ఆయన స్పష్టం చేశారు. పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని ఆయన అన్నారు. శంకుస్థాపన అనంతరం వెంటనే పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారం తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణ వివరాలు లబ్ధిదారులకు క్షుణ్ణంగా వివరించాలని, దశల వారీగా అందించే నిర్మాణ సామగ్రి వివరాలు కూడా అందించాలని ఆయన సూచించారు. శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణి, అలజంగి జోగారావు, విశ్వాసరాయి కళావతి తమ నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలను గురించి వివరించారు. అటవీ భూముల్లో గృహ నిర్మాణాలకు అవకాశం కల్పించాలని, పొజిషన్ సర్టిఫికేట్ లేదా పట్టాలు అందజేయాలని కోరారు. గతంలో గృహ నిర్మాణ పథకాలు క్రింద నిర్మించి ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న గృహాల స్థానంలో కొత్త ఇళ్ళు నిర్మించుటకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలకొండ నగర పంచాయతీలో నీటి పథకం ఓ.హెచ్.ఆర్ లు నిర్మాణానికి స్థలం కేటాయింపులు చేయాలని శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ కోరారు. రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భామిని మండలంలో వంశధార కాలువలపై బ్రిడ్జిలు, అప్రోచ్ రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని పాలకొండ శాసన సభ్యులు కళావతి అన్నారు. పాలకొండ నియోజక వర్గం సీతంపేటలో ఒక ఏకలవ్య పాఠశాల మంజూరు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర టిక్కో అధ్యక్షులు జమ్మాన ప్రసన్న కుమార్, జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఓ.ఆనంద్, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్, కార్యనిర్వహక ఇంజనీర్లు జె.శాంతీశ్వర రావు, జి.మురళి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ (బొబ్బిలి) రాంబాబు,ఇంజనీరింగ్ అధికారి ఆర్.అప్పల నాయుడు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం.జేమ్స్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పరిశ్రమల అధికారి సీతారామ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టిబాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి అవకతవకలపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ జరిపించాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా కేంద్ర సహకారం సీఈవో డీవీఎస్ వర్మ జనరల్ మేనేజర్ డి అన్నపూర్ణ లపై పాలకవర్గం వెంటనే చర్యలు తీసుకోవాలనీ అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు విల్లూరి పైడారావు డిమాండ్ చేశారు.

విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మూడు కోట్లు అవినీతి జరిగినట్లుగా సెక్షన్ 51 ఎంక్వయిరీలో తేటతెల్లమైనదని పైడారావు అన్నారు.దీనికి బాధ్యులైన వారిని ప్రాసిక్యూట్ చేయాలని సహకార సంఘాల రిజిస్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. దీనిపై ప్రస్తుత పాలకవర్గం వెంటనే స్పందించి సీఈవో డీవీఎస్ వర్మను జనరల్ మేనేజర్ దాసరి అన్నపూర్ణను విధుల నుంచి తప్పించాలని అన్నారు.అలాగే గత ఐదు సంవత్సరాల నుండి బ్యాంకులో జరిపిన అవకతవకల పైన నర్సీపట్నం బ్రాంచ్ లో సుమారు రెండు కోట్లు బినామీ రుణాలు మంజూరు చేసిన సీఈవో డివిఎస్ వర్మ జనరల్ మేనేజర్ డి అన్నపూర్ణలపై పూర్తిస్థాయిలో ఎంక్వ యిరీ జరిపించాలనివారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను పైడారావుకోరారు.

# కులు మున్సిపల్ కౌన్సిల్ ను సందర్శించిన జివిఎంసి కార్పొరేటర్ల బృందం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అధ్యయన యాత్రలో భాగంగా జివిఎంసి కార్పొరేటర్ల బృందం హిమాచల్ ప్రదేశ్ లోని కులు మున్సిపల్ కౌన్సిల్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కులు మున్సిపల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి ఆర్ నేగి, సెక్షన్ ఆఫీసర్ సరిత తదితరులు కార్పొరేటర్ల బృందానికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కులు మున్సిపల్ కౌన్సిల్ లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కార్పొరేటర్ల బృందానికి వివరించారు. అలాగే విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో చేపడుతున్న పలు ప్రాజెక్టులను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో వారికి వివరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కులు మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ 35 కోట్లని, ఇక్కడ ప్రతి ఇంటికి 24 గంటలు పైపుల ద్వారా త్రాగు నీటి సదుపాయం అందుతుందని, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ మొదలైనవి 100% అమల్లో ఉంటున్నాయని, పారిశుద్ధ్యం లో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ ఉంటుందని, కొండవాలు ప్రాంతమైన ప్రతి ఇంటికి రహదారి సదుపాయం కలదని తెలిపారు. ప్రతి ఇంటి నుండి రూ.50 చెత్త పై యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారని, ఆ బాధ్యతను ఎస్ హెచ్ జి గ్రూపులకి అప్పజెప్పాలని, వారు వసూలు చేసిన సొమ్ములో 10శాతం తిరిగి ఎస్ హెచ్ జి గ్రూపులకు ప్రభుత్వం ఇస్తుందని, ఇక్కడ ప్రజలు స్వచ్ఛందంగా యూజర్ చార్జీలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూపులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని, వారే స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఏర్పాట్లు చేస్తుందని, వారు తయారుచేసిన కొన్ని ఉత్పత్తులను కొనుగోలు చేశామని తెలిపారు.

అలాగే విశాఖ నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలులో భాగంగా సంక్షేమ పథకాల అమలు, నగరంలో చేపడుతున్న ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణం తదితర అంశాలను డిప్యూటీ మేయర్ వివరించారు. అనంతరం నగర మేయర్ తరపున విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ను సందర్శించాలని డిప్యూటీ మేయర్ ఆహ్వానించారని, వారు సాంప్రదాయపద్ధతిలో జివిఎంసి బృందాన్ని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు బాణాల శ్రీనివాస రావు, పీలా శ్రీనివాసరావు, స్టాలిన్, వసంత లక్ష్మి, కవిత తో పాటు కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సందడి చేసిన మాటరాని మౌనమిది చిత్రం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తమ చిత్రానికి ప్రేక్షకుల నుండి మంచి పాజిటివ్ టాక్ రావడం పట్ల మాటరాని మౌనమిది చిత్ర యూనిట్ హర్షం వ్యక్తం చేసింది. ఈ చిత్ర యూనిట్ నగరంలో సందడి చేసింది. ప్రేక్షకులతో కలిసి వెంకటేశ్వర థియేటర్ లో చిత్ర యూనిట్ సినిమాను తిలకించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సుకు పూర్వాజ్, నిర్మాతలు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ వాసుదేవులు, హాస్యనటుడు కాశీరాజు, గాయకుడు ఆలీ మాట్లాడారు. థియేటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాటరాని మౌనమిది తమ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చిత్రానికి పాజిటివ్ టాక్ రావడంతో తాము పడిన కష్టమంతా మర్చిపోయామని పేర్కొన్నారు. కామెడీ తో పాటు థ్రిల్లర్ బ్యాక్ గ్రౌండ్ లో చూపించిన సరికొత్త లవ్ స్టోరీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుందని అన్నారు. సంగీతంతో పాటు చిత్రంలోని పాటలు ప్రేక్షకుల మనసును దోచుకున్నాయని తెలిపారు. విశాఖ, ఆరుకు, విజయనగరం ప్రాంతాల్లో గల అద్భుతమైన లోకేషన్ లో చిత్రీకరించిన తమ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో విజయపదంలో దూసుకుపోతుందని చెప్పారు. తమ చిత్రం సరికొత్త కథనంతో అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటోందని తెలిపారు. విడుదలైన రోజునే ఉభయ రాష్ట్రాల్లో తమ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టినందుకు చిత్ర యూనిట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంచి కథ బలం ఉన్న చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ప్రేక్షకుల కోరిక మేరకు గాయకుడు ఆలీ ఓ పాట పాడి ఉర్రూతలూగించారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179



## జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ,

(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)

విశాఖపట్నం-530003



తేది : 21-8-2022, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.